

నేటి దినపత్రిక

# సూర్య

శుక్రవారం
9 ఫిబ్రవరి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల


# ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి సీఎం షాక్

- కందుకూరు వైకాపా ఇన్‌ఛార్జిగా అరవింద?
- సీఎం సమక్షంలో పార్టీలో చేరిన పెంచలయ్య యాదవ్ కుటుంబం
- అరవిందను కందుకూరు నుంచి పోటీలో దించాలని నిర్ణయం
- పెంచలయ్య పార్టీలో చేరే సమయంలో మహీధర్‌రెడ్డికి తెలిపిన సీఎం
- రామాయపట్నం పోర్టు కార్యాలయ గదికి తాళం
- పోర్టు నిర్వాసితుల పక్షాన ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి ప్రత్యక్ష పోరాటం
- గతంలో జరిగిన ఆందోళనలు చర్చలతో ముగింపు, నేడు తీవ్రస్థాయిలో ఆగ్రహం
- అసెంబ్లీ నుంచి నేరుగా పోర్టు వద్దకే వెళ్లిన ఎమ్మెల్యే
- కాలయాపనతో సన్నగిల్లినా టిడిపి వైపు వెళ్లే ఆలోచనలు
- స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటున్న టిడిపి అధిష్ఠానం
- కందుకూరు టిడిపి టిక్కెట్ సొంత బలంగా ఉన్న ఇన్‌ఛార్జి ఇంటూరికే
- ప్రశ్నార్థంగా మారిన ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి రాజకీయ భవిష్యత్తు





సూర్యప్రతినిధి, ఒంగోలు

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి టిక్కెట్ విషయంలో ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి షాక్ ఇచ్చారు.. అదే స్థాయిలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి వైకాపా వర్గీయుల ఆధీనంలోని రామాయపట్నం పోర్టు కార్యాలయానికి తాళాలు వేసి షాకిచ్చారు.. అసెంబ్లీలో టిక్కెట్ విషయంలో జరిగిన చర్యకు ప్రతి చర్యగా మహీధర్‌రెడ్డి గ్రామస్థులతో కలసి తన ఆగ్రహాన్ని వ్యక్తం చేసినట్లు స్పష్టమౌతుంది. మహీధర్‌రెడ్డి నారా లోకేష్‌ను కలిశారని ప్రచారం జరిగిన 24 గంటల్లోనే కందుకూరు వైకాపా టిక్కెట్ సిట్టింగ్ ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి కాకుండా ఓ బీసీ మహిళకు సీఎం దాదాపు ఖరారు చేశారు. వైకాపాలో అవకాశం లేకపోవడం.. టిడిపి వర్గీయులు వ్యతిరేకిస్తున్న తరుణంలో కందుకూరు ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి పయనం ఎటు అనేది ప్రశ్నార్థకంగా మారింది.

కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి రాజకీయ భవిష్యత్తుపై నీలినీడలు అలుముకున్నాయి. 2024 ఎన్నికల్లో కందుకూరు అసెంబ్లీ స్థానానికి వైకాపా బీసీ అభ్యర్థిని రంగంలోకి దించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో పలువురి పేర్లు పరిశీలించినప్పటికి కందుకూరులో పోటీకి పలు అంశాల్లో అభ్యర్థులు బలంగా లేకపోవడంతో ప్రక్రియ ఆలస్యమయ్యింది. తాజాగా ఆదిశంకర్ కాలేజీ ఛైర్మన్, విడవలూరుకు చెందిన పెంచలయ్య యాదవ్ తన కుమార్తెలు అరవింద, ఐశ్వర్యలతో

మిగతా 3లో

# అంకెల గారడి.. బుగ్గన బడ్జెట్

- బడ్జెట్ కొండంత... విడుదల గోరంత - అప్పులాంధ్రప్రదేశ్‌గా మార్చింది జగనే
- వడ్డీలు కట్టలేని దుస్థితిలో రాష్ట్రం - వైసీపీ ప్రవేశపెట్టిన ప్రతి స్కీం ఓ స్కాం
- రూ.13 వేల కోట్ల రెవెన్యూ లోటును.. రూ.44 వేల కోట్లకు, రూ.35 వేల కోట్ల ద్రవ్యలోటును రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనుడు బుగ్గన
- ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు ఏలూరి, గొట్టిపాటి, డోలా

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్లో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్‌రెడ్డి అంకెలను మసిపూసి మారేడుకాయ చేసి అంకెల గారడి చేశారని ఉమ్మడి ప్రకాశం ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివ రావు, గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీబాలవీరాంజనేయస్వామిలు విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వ గొప్పలు చెప్పేందుకు కొన్ని అంకెలు పెంచి చూపారని పేర్కొన్నారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నామని చాటుకునేందుకు రెవెన్యూ లోటును తగ్గించి చూపారని మండిపడ్డారు. చేసిన అప్పులకు చెల్లించే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. రూ.13 వేల కోట్ల రెవెన్యూ లోటును.. రూ.44 వేల కోట్లకు, రూ.35 వేల కోట్ల







ద్రవ్యలోటును రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనుడు బుగ్గన అన్నారు. వైకాపా ప్రభుత్వం 2019-20లో రూ.1.80 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారని.. 2024-25కి అది రూ.2.86 లక్షల కోట్లకు పెరిగినా, రాష్ట్ర అప్పులు రూ.12 లక్షల కోట్లు దాటడం అసమర్థ ఆర్థిక నిర్వహణకు నిదర్శనం అన్నారు. శాసనసభలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ కాదు.. ఓటికుండ బడ్జెట్ అని ఎద్దేవా చేశారు. అయిదేళ్లలో సగటు రెవెన్యూ ఆదాయం పెరిగినా.. వైకాపా ప్రభుత్వ చేతగాని తనం వల్ల రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు భారీగా పెరిగాయన్నారు. వాస్తవ మూలధన వ్యయం తక్కువగా ఉందని, ఆస్తుల కల్పనే లేదనీ అప్పులపై

మిగతా 3లో

## శిద్దా వెంకట సుబ్బారావుకు ఘన నివాళి

సంస్మరణ కార్యక్రమానికి తరలివచ్చిన ప్రముఖులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు



12 లో...





# మెప్మాలో 'సిట్' వేయండి

- రూ.100 కోట్ల కుంభకోణాన్ని నిగ్గు తేల్చాలని డిమాండ్
- వైసిపి నేతల క్రిమినల్ ఉచ్చులో డ్వాక్రా మహిళలు
- మొదటి నుంచి మేయర్ గంగాడ సుజాతది క్రిమినల్ చరిత్ర
- బాధిత డ్వాక్రా మహిళలకు న్యాయ సహాయం చేసేందుకు టిడిపి సిద్ధం

ఒంగోలు, మేజర్‌న్యూస్: మెప్మాలో జరిగిన రూ.100 కోట్ల కుంభకోణంపై 'సిట్' వేసి నిగ్గు తేల్చాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. వైసీపి నేతల క్రిమినల్ ఉచ్చులో అమాయక డ్వాక్రా మహిళలు చిక్కుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మెప్మాలో జరిగిన డ్వాక్రా నిధుల కుంభకోణంపై పలు విషయాలు మాట్లాడారు. వైసీపి ద్వితీయ నేతల అరాచకాలు హద్దు అదుపు లేకుండా పోయాయని ధ్వజమెత్తారు. భూకబ్జాలే కాకుండా ఇప్పుడు ఏకంగా పొదుపు

మిగతా 3లో

## విద్యార్థులకు నులి పురుగులపై అవగాహన ర్యాలీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: శుక్రవారం జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా కర్లపాలెం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కర్లపాలెం హైస్కూల్ విద్యార్థులకు అవగాహన ,ర్యాలీ నిర్వహించారు. కర్లపాలెంలో 4783 మంది విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులు ఇవ్వాల్సి ఉందని పి హెచ్ సి వైద్యాధికారి ఎం.గోపీనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఓ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ నేతాజీ ,ఈ ఓ ఆర్ డి ఏలీషాబాబు, హెచ్ ఎం వేణు మాధవ్ ,మెరిమ్మ ,ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టీడీపీలోకి చేరిక



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం, పెదగొల్లవారిపాలెం పంచాయతీలోని బత్తులవారిపాలెం గ్రామానికి చెందిన ముగ్గురు వైసిపి నాయకులు కర్లపాలెం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టీడీపీ పార్టీలోకి చేరారు. బత్తులవారి పాలెం 5వ వార్డ్ వైసీపీ మెంబర్ బత్తుల సీతారామయ్య మరియు వైసిపి నాయకులు ఉసా రాంబాబు, నక్కల నాగ గోపి లు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ గారి చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీ లోకి చేరారు.ఈ కార్యక్రమములో ఏపూరి భూపతి రావు, నక్కల వెంకటస్వామి,పిట్ల వేణుగోపాల రెడ్డి,పమిడి రవీంద్ర, బోయిన వెంకటస్వామి, మద్దిబోయిన నాగరాజు, పమిడి శ్రీనివాస రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భట్టిప్రోలు తహసీల్దారు గా పద్మావతి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండల నూతన తహసీల్దారు గా చక్రవరం పద్మావతి గురువారం భట్టిప్రోలు కార్యాల యంలో బాధ్యతలు చేప ట్టారు.ఈమె నెల్లూరు జిల్లా,నెల్లూరు నుండి ఎన్నికల బదిలీల్లో భాగంగా భట్టిప్రోలు బదిలీపై వచ్చారు.ఇప్పటివరకు ఇ క్కడ పనిచేసిన తహసిల్దారు సుభద్ర ప్రకాశం జిల్లా బల్లికురప కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. తహసీల్దారు పద్మావతికి కార్యాలయ సిబ్బంది సాదర స్వాగతం పలికి, బొకేలు,శాలువాలతో డిప్యూటీ తహసిల్దార్,ఆర్ ఐ,మండల సర్వేయర్,పలు గ్రామాల సర్వేయర్లు, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది తదితరులు సత్కరించారు.ఈ సందర్భంగా నూతన తహసిల్దారు మాట్లాడుతూ ఎన్నికలు సక్రమంగా జరిగే విధంగా వివిధ పార్టీల నాయకులు, మండల ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.మండల పరిధిలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తేవాలని ఈ సందర్భంగా విలేకరులకు సూచించారు. అనంతరం రేపల్లె ఆర్డీవో ఆదేశాల మేర స్థానిక విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ను సందర్శించి,ఎన్నికలకు అవసరమయ్యే స్ట్రాంగ్ రూముల కొరకు పాఠశాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పోతార్లంక శ్రీరామకృష్ణ, కంప్యూటర్ ఆపరేటర్ రాజేష్,పాఠశాల కరస్పాండెంట్ ఎంపీ వెంకట్రావు లున్నారు.

## భట్టిప్రోలు నూతన ఎస్ఐగా శ్రీనివాసరావు నియామకం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు పోలీస్‌స్టేషన్ నూతన సబ్ ఇనస్పెక్టరుగా కే.శ్రీనివాసరావు రానున్నట్లు తెలియవచ్చింది.ఈయన బాపట్ల జిల్లా హెడ్ క్వార్టర్ నుండి ఎన్నికల బదిలీలలో భాగంగా భట్టిప్రోలు వస్తు న్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ అంబటి చంద్ర శేఖర్ ప్రకాశం జిల్లా మేదరమెట్ల పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. నూతన ఎస్ఐ శ్రీనివాసరావు రెండురోజులలోభట్టి ప్రోలుఎస్ఐగా బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలియవచింది.

# అందుబాటులో గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ వైద్యం



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన నూతన సంస్కరణలతో ప్రజాహిత పాలన కొనసాగుచున్నదని, అందులో భాగంగా వైద్య,విద్యారంగాల లో పెను మార్పులకు శ్రీకారం చుట్టి గ్రామీణ పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డాక్టర్ మే రుగ నాగార్జున అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో రూ8.60 కోట్లతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ ఆరోగ్య కేంద్ర భవనాలను మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా వైద్య రంగంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ వైద్యశాలలతో దీటుగా ప్రభుత్వపరంగా ఉచిత వైద్యాన్ని అందించేందుకు ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అందులో భాగంగా వేమూరు నియోజకవర్గ కేంద్రంలో సాంకేతిక పరమైన అన్ని హంగులతో కూడిన 30 పడకల ఆసుపత్రిని నిర్మించడం జరిగిందన్నారు.గం 24 ల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండడంతో పాటు అత్యవ సరమైన చికిత్సలు,అన్ని రకాల పరీక్షలు మేజర్,మైనర్, శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు తగిన రీతిలో వైద్యులను,సిబ్బందిని అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందన్నారు. దశాబ్దాల కాలం నుండి నియోజకవర్గంలోని కృష్ణా నది పరివాహక లంక గ్రామాల ప్రజలు, పేదలైన వారు, సరైన వైద్యం అందుబాటులో లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని,దానిని దృష్టిలో పెట్టుకుని సామాజిక వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రిని కోరగా అందుకు స్పందించిన జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి ప్రజాహితమైన అనేక కార్యక్రమాలతో రాష్ట్ర ప్రజలకు సేవలందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రజలతో పాటు ఉద్యోగస్తులంతా ఆశీర్వదించాలని రానున్న ఎన్నికల్లో మరోసారి ఆయనను గెలిపించాలని సభా ముఖంగా కోరారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ధనుంజయ స్వాగతం పలికారు.మెడికల్ హెల్త్ సెంటర్ అధికారిని డాక్టర్ డి వి కే హరిణి నివేదిక సమర్పించారు. కార్యక్రమంలో ఉడా చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు,జడ్పిటిసి గాజుల హేమలత,బాపట్ల జిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏవి శేషు కుమార్, ఏపీ ఎమ్మెస్ ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ ప్రసాద్,మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉప్పు శిరీష, అమృతలూరు మండల అధ్యక్షు లు రాపర్ల నరేంద్ర,యార్డు మాజీ చైర్మన్ ఏడుకొండలు,సొసైటీ అధ్యక్షులు గాజుల భాను ప్రకాష్, మాజీ ఎంపీపీ బొలిశెట్టి ప్రభాకర్ రావు,జే సి ఎస్ కన్వీనర్ దాది సుబ్బారావు,డేవిడ్ విజయ్ కుమార్,ఎంపిటీసీ సుజాత, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు,డి మేరీస్ బాబు, చాగలమర్రి స్రవంతి, శ్రీకాంత్,ఎంపీడీవో శేషగిరిరావు, వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 14 న యానాదుల శంఖారావం మహాసభ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఈ నెల 8 తేదీన కర్లపాలెం ఆర్య వైశ్య కల్యాణ మండపంలో యానాదుల రాష్ట్ర మహా సభ జరుగనున్నదని యానాది సంఘాల మహాకూటమి రాష్ట్ర అధ్యక్షులు బాపట్ల వెంకటపతి అన్నారు.కర్లపాలెం వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో కరపత్రం ఆవిష్క రణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా వెంకటపతి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు అయినప్పటికీ ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. నేటికి యానాదులకు రేషన్ కార్డులు ,ఆధార్ కార్డులు లేవంటే అధికారులు, ప్రజాప్రతినిధులు సిగ్గు పడవలసి అవసరం ఎంతైనా ఉందన్నారు. యనాధులకు దామాషా ప్రకారం చట్ట సభలలో 5 శాసనసభ స్థానాలు,1 పార్లమెంటు, గిరిజన సలహా మండలిలో చోటు,శాసన మండలిలో 2 ఎమ్మెల్సీలు,1జిల్లా పరిషత్ చైర్మన్, టి టి డి,శ్రీశైలం బోర్డు డైరెక్టర్లుగా ,ఎస్టీ కమీషన్ లో ప్రాతినిధ్యం ,బాల బాలికల గురుకుల పాఠశాలలో సీట్లు పెంపకం ,జి ఓ నెంబర్ 52 ను రద్దు తదితర సమస్యల పరిస్కారంకు జరుగు రాష్ట్ర మహాసభకు యానాదులు అందరు తరలి రావాలని వెంకటపతి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యానాది సంఘాల మహా కూటమి చీఫ్ అడ్వైజర్ ఈగ శ్రీనివాసరావు, అధికార ప్రతినిధి యాకశిరి నరసింహారావు, కోశాధికారి బెల్లంచర్ల ప్రసాద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, తుమ్మా కొండలు,గోసాని తిరుపతమ్మ ,గోసాని రాంబాబు, జి.అరుణ ,జీవన్ బాబు,కోనేటి సుందరమ్మ ,తలపల జీవన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకోవాలి: ఎంఈఓ దేవరాజ్



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భారత విద్యార్థి ఫెడరేషన్, ఎస్ఎఫ్ఐ మరియు అంబేద్కర్ యూత్ అద్దేపల్లి ప్రాథమి కోన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు రూపొం దించిన బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భట్టిప్రోలు మండల విద్యాశాఖ అధికారి ఎన్ దేవరాజ్ పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగం లో అంశాలను విద్యార్థి దశనుండే అవగా హన చేసుకోవాలన్నారు.దేశంలోని పౌరులందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం,న్యాయాన్ని అందించింది వీటి అమలు కోసం పౌరులందరూ కృషి చేయవలసిన అవసరం ఉందని,దేశంలో పౌరులందరికీ ఉచిత విద్య అందించాలని రాజ్యాంగం చెప్పిందన్నారు.దానిని అనుసరించే ఈ రోజు ప్రభుత్వాలు ఉచిత విద్యను అందిస్తున్నాయని పౌరుల ంద రూ వినియోగించుకోవాలని అన్నారు.ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో బాలలకు కూడా కొన్ని హక్కులు ఉన్నాయన్నారు. కాబట్టే సాధ్యపడిందన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు బాగా చదువుకునే మంచి ప్రయోజకులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అద్దేపల్లి అంబేద్కర్ యూత్ సభ్యులు రాజేష్,సందీప్,కే న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా డైరెక్టర్ దాసరి కిరణ్,స్కూల్ హెచ్ఎం హెచ్ ప్రశాంతి,టీచర్లు సునీత,భువనేశ్వరి, విజయలక్ష్మి,రత్నాకర రావు,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉగ్రనరసింహారెడ్డి జన్మదిన వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పుట్టినరోజు సందర్భంగా జన్మదిన వేడుకలను గురువారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా తెలుగుదేశం నాయకులు అభిమానుల ఆనందోత్సాహాల మధ్య కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని పలువురికి పంచిపెట్టారు. అనంతరం పలువురు మాట్లాడుతూ డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో టిడిపి శ్రేణుల ఆదరాభిమానాలు పొంది సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు కలిగి కనిగిరి నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించాలని అదేవిధంగా రాబోవు ఎన్నికల్లో కనిగిరి ఎమ్మెల్యేగా ఆఖండ మెజారిటీ సాధించి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ది చెసేవిధంగా ప్రతిఒక్కరూ కృషిచేయాలని తెలుపుతూ డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డికి మండల టిడిపి తరపున నాయకుల అభిమానుల తరపున ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, సర్పంచ్ శ్రీరాం పద్మావతి, కామనబోయిన వెంకటస్వామి (సర్పంచ్), ఉపసర్పంచ్ నరసయ్య, నాయకులు యన్.సి. మాలకొండయ్య, దాసరిమల్లికార్జున, కె.మహబూబ్ బాషా, బండారు వెంకటరామయ్య, వడ్లమాని నారాయణఆచారి, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, పోకల మాల్యాద్రి, చావాసుబ్బయ్య, ఎ.రామ కృష్ణంరాజు, బత్తుల వెంకటాద్రి,పి. వెంకటేశ్వర్లు,షేక్ ఖాజా, షేక్ ఖాజావలి, బత్తుల శ్రీను, వి.వెంకటనారాయణ, యేసు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ



నగరం, మేజర్‌న్యూస్: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ చక్రపాణిప్రసాద్ అధ్యక్షతన ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు, వైద్య సిబ్బందికి జాతీయ నులిపురుగుల నివారణపై గురువారం శిక్షణ నిర్వహించారు. ధూళిపూడి పిహెచ్‌సి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎస్. బాబురావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 6420 మంది 2-19 సంవత్సరాల మధ్య వయసున్న విద్యార్థులున్నారని, నేడు అనగా శుక్రవారం మధ్యాహ్నం భోజనం చేసిన గంట తర్వాత వీరికి ఆల్బెం డ్జోల్ మాత్రలు మింగించాలని సూచిం చారు. మాత్రలు మింగిన తర్వాత విద్యా ర్థులకు ఏమైనా సమస్య ఉత్పన్నమైతే పరిష్కరించేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో వుంటారన్నారు. కార్యక్ర మంలో ఎంఇఓ వీరాంజనేయులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయి ప్రదర్శనతోనే విజ్ఞానం



రేపల్లె మేజర్ న్యూస్: పారిశ్రామిక కర్మగారాల పరిశీలనతోనే విద్యార్థులకు విజ్ఞానం లభిస్తుందని పేటేరు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపా ధ్యాయులు చెరుకూరి బాపూజీ అన్నారు. గురువారం పాఠశాలకు చెందిన వృత్తివిద్యా కోర్సుల విద్యార్థులను క్షేత్ర స్థాయి ప్రదర్శనకు డివిసీమ పాలిటెక్నిక్ కళాశాలకు తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగం, కంప్యూటర్ సైన్స్, లాబ్, ఇంజనీరింగ్ లాబరేటరీన్ వనితీరును విద్యార్థులకు వివరించామని తెలిపారు. విద్యార్థులలో వైజ్ఞానిక నైపుణ్యత పెంపొందించేం దుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో వృత్తి విద్యా నిపుణులు మహమ్మద్ రౌఫని, పావని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి సీఎం షాక్

**మొదటి పేజీ తరువాయి** కలిసి శాసనసభలోని ముఖ్యమంత్రి ఛాంబర్‌లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైకాపాలో చేరారు. ఇదే సమయంలో అసెంబ్లీలో ఉన్న కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డిని సీఎం పిలిపించి మహీధర్‌రెడ్డితో మాట్లాడినట్లు సమాచారం. ఈ సందర్భంగా సిఎం ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డితో తాను కందుకూరు స్థానాన్ని బీసీకి ఇవ్వనున్నట్లు అందులో భాగంగా పెంచలయ్య యాదవ్ కుమార్తె అరవింద పోటీ చేస్తారని ఆమెకు సహకారం అందించాలని చెప్పినట్లు తెలుస్తుంది. ఆ కార్యక్రమం అనంతరం మహీధర్‌రెడ్డి రామాయపట్నం పోర్టు వద్ద కర్లపాలెం గ్రామస్థులు చేస్తున్న ధర్నా వద్దకు చేరుకున్నారు.

**ఆగ్రహం.. పోర్టు కార్యాలయానికి తాళం**

తమ సమస్యలు పరిష్కరించాలని గత వారం రోజుల నుంచి కర్లపాలెం గ్రామస్థులు రామాయపట్నం పోర్టు పనులను అడ్డుకుని ఆందోళన చేస్తున్నారు. అయితే గురువారం ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి అసెంబ్లీలో జరిగిన పరిణామాల అనంతరం అక్కడకు చేరుకొని అధికార పార్టీ ప్రభుత్వం, వైకాపా వర్గీయుల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను వ్యతిరేకిస్తూ కర్లపాలెంవాసులు చేస్తున్న ఆందోళనలో పాల్గొనడం చర్చనీయాంశంగా మారింది. కర్లపాలెం వాసులకు మద్దతుగా ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి దీక్షలో కూర్చున్నారు. పోర్టు అధికారులపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పోర్టు సిబ్బంది ఉండే కార్యాలయ గదికి తాళం వేసి తమ నిరసన తెలిపారు. అక్కడ జరుగుతున్న పరిణామాలను వీడియో చిత్రీకరిస్తున్న సెక్యూరిటీ మొబైల్ సైతం లాక్కున్నారని తెలుస్తుంది. పోర్టు అధికారులు నచ్చచెప్పేందుకు యత్నించిన మహీధర్‌రెడ్డి వారిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అయితే పోర్టు అధికారులు తమ సమస్యలు పరిష్కరించలేదని పలు సార్లు నష్టపోతున్న ప్రజలు ఆందోళన చేసిన చర్చలతో సర్దుమణిచిన ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి నేడు ప్రత్యక్ష పోరాటంలో పాల్గొనడం వెనుక రాజకీయ సమీకరణలు మారడంతోనే జరిగిందని భావిస్తున్నారు.

**ముందే గ్రహించారా?**

అధికార పార్టీ కందుకూరు టిక్కెట్ విషయంలో తన పట్ల సుముఖంగా లేదని ముందుగానే గ్రహించిన ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి నెల్లూరు జిల్లాలో గతంలో వైకాపాలో ఉండి నిరాదరణకు గురై ఇతర పార్టీల్లో కీరోల్‌గా మారిన ఎమ్మెల్యే ద్వారా ఓ ముఖ్యనేతకు టచ్‌లోకి వెళ్లినప్పటికీ నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం అవడంతో ఆ పార్టీ ముఖ్యనేత సైతం మహీధర్‌రెడ్డి ప్రస్తావనను తన వద్దకు తీసుకురావద్దని అన్నట్లు సమాచారం. వైకాపా కందుకూరు అభ్యర్థిగా బీసీ మహిళలు నిర్ణయించిన తరుణంలో మహీధర్‌రెడ్డి రాజకీయ భవిష్యత్తు కోసం టిడిపి వైపు చూసిన స్థానిక పరిస్థితుల దృష్ట్యా టిడిపి అధిష్టానం టిక్కెట్ ఇచ్చే అవకాశాలు లేవని స్పష్టమౌతుంది.

గత 30 ఏళ్లుగా టిడిపి, ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి అనే కోణంలోనే వైరి వర్గాలు ఏర్పడ్డాయి. టిడిపి మహీధర్‌రెడ్డికి ఛాన్స్ ఇస్తే ప్రస్తుతం టిడిపి ఉన్న అనుకూలతలు కోల్పోవడంతో పాటు తొలి నుంచి మహీధర్‌రెడ్డికి వ్యతిరేకంగా ఉన్న వారు వైకాపా పంచాన చేరే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే టిడిపి అధిష్టానం ఈసారి ఎన్నికల్లో తన సొంత బలంగా ఉన్న ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావును పోటీలో ఉంచాలని నిర్ణయానికి వచ్చిన తరుణంలో మహీధర్‌రెడ్డి టిడిపిలోకి వచ్చినప్పటికి కందుకూరు టిక్కెట్ మాత్రం ఉండదని టిడిపి సీనియర్ లీడర్లు అంటున్నారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి ఏ పార్టీలో ఉంటారు లేక పోటీకి దూరంగా ఉంటారా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

# ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు, ఫిర్యాదులను పరిష్కరిస్తాం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఓటర్ల జాబితాలోని మార్పులు, చేర్పులపై వ్రాత పూర్వకంగా వచ్చే అభ్యంతరాలను, ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఓటర్ల జాబితా, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీలు సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకొని తప్పొప్పులను సరి చేస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఫారం-7 ధరఖాస్తులు 0.1 శాతం కన్నా ఎక్కువ వస్తే ఆ ఓట్లను తొలగించాలంటే రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అనుమతి తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనల మేరకు ఎన్నికల ప్రక్రియపై సంపూర్ణ అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.



మార్పులు, చేర్పులు పై వచ్చిన ఫారంలను డ్రైవ్ మోడ్ లో క్లియర్ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓటర్ల జాబితాపై వ్రాత పూర్వకంగా వచ్చే ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుచున్నదని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి శ్రీలత, వైఎస్సార్సీపీ ప్రతినిధి దామరాజు క్రాంతి కుమార్, టిడిపి ప్రతినిధులు ఎం. కాలేష బేగ్, స్వరూప్, ఐఎన్సి ప్రతినిధి రసూల్, బిజెపి ప్రతినిధి సత్యనారాయణ, బిఎస్పి ప్రతినిధి ఎర్రయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి సుదర్శన్, ఎన్నికల విభాగపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణలో అధికారులంతా పూర్తి బాధ్యత వహించాలి

**– రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు పద్మావతి**

ఒంగోలు, మేజర్‌న్యూస్: బాలల హక్కుల పరిరక్షణలో అధికారులంతా భాగస్వామ్యం కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఎస్సిపిసిఆర్) సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు,గురువారం పట్టణంలో ప్రకాశం, నెల్లూరు, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల స్త్రీ,శిశు సంక్షేమ శాఖ,బాలల సంరక్షణ విభాగాలు, కార్మిక శాఖ,విద్యా శాఖ, పోలీసు శాఖ,వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, బి.సి.వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు, బాలలతో కలిసి పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ సమన్వయంతో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ మాధురి ఆధ్వర్యంలో జరిగిన ప్రాంతీయ సదస్సులో జ్యోతి ప్రజ్వలన అనంతరం వీరు మాట్లాడారు. 5 జిల్లాల్లో ఇటీవల కాలంలో నమోదైన బాలకార్మిక కేసులు ఎన్ని,వీరికి




ప్రభుత్వం అందిస్తున్న మ్యాచింగ్ గ్రాంట్‌పై ఎటువంటి చర్యలు చేపట్టారు. లబ్ధి పొందిన వారి పూర్తి వివరాలపై కార్మిక శాఖాధికారులు నుండి ఆరా తీశారు. అలాగే ఈ 5 జిల్లాల్లో గత రెండేళ్లుగా జరిగిన బాల్య వివాహాల కేసులు ఎన్ని నమోదు జరిగాయి. గిరిజన ప్రాంతాల్లో తండ, గూడెం, గిర్నాజరవుతున్న ఉపాధ్యాయులు,నాన్ టీచింగ్ ఉద్యోగుల వివరా లపై ఆరా తీశారు. ఈ సందర్భంగా బత్తుల పద్మావతి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల అధికారుల సమన్వ యంతో బాలల హక్కులు గెలవాలి, వారి సంక్షేమం శత శాతం నెరవేరాలనే ఏకైక ధ్యేయంతో పాటు చర్చించిన వివిధ అంశాలతో ప్రభు త్వానికి వివిధ సిఫారసులు చేయనున్నామన్నారు. కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ ప్రోగ్రాం డైరెక్టర్ ఫ్రాన్సిస్ తంబి, నెల్లూరు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ సుజన, బాపట్ల ప్రాజెక్టు డైరెక్టర్ ఉమా, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, డిప్యూటీ డిఈవో బేబి రాణి, బాపట్ల డిఆర్‌డిఏ పిడి కృష్ణ, మెప్మా పీడి రవి కుమార్, సి హనుమంతురావు డిప్యూటీ సిఈవో జెడ్పీ ఒంగోలు, డిసిపివో ప్రకాశం, నెల్లూరు జిల్లాలు పాల్గొన్నారు.

## అంకెల గారడి.. బుగ్గన బడ్జెట్

**మొదటి పేజీ తరువాయి** వడ్డీ కట్టలేని దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకువచ్చారన్నారు. కార్పొరేషన్ల రుణాలు పెరిగినా, ఆదాయాలు లేవన్నారు. పన్నుల బాదుడు తప్ప బడ్జెట్‌లో కొత్త అంశాలు ఏమీ లేవన్నారు. ప్రస్తుతం ఏపీ అప్పులు రూ.11.58 లక్షల కోట్లు అన్నారు. మద్యం బాండ్లు రూ. 16,000 కోట్లు, కార్పొరేషన్ హామీలు రూ. 1,10,603 కోట్లు, కార్పొరేషన్ తనఖాలు రూ. 94,928 కోట్లు, డిస్కమ్ బకాయిలు రూ. 27,284 కోట్లు, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు 95,400 కోట్లు అప్పులు రెట్టింపు అయ్యాయన్నారు. 2019లో టీడీపీ ప్రభుత్వం తీసుకున్న దానికంటే 4 రెట్ల అప్పు వైసీపీ చేసిందన్నారు. అప్పులు తప్ప అభివృద్ధి ఘనత లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అప్పులాంధ్రప్రదేశ్‌గా మార్చిన జగన్ అండ్ కోదే అన్నారు. వైసీపీ హయాంలో తీసుకొచ్చిన ప్రతీ స్కీం ఓ స్కామ్‌గా మారిందన్నారు. వైసీపీ హయాంలో ధరల పెంపు.. పన్నుల భారం తప్ప మరి ఏమీ లేదన్నారు. రిజిస్ట్రేషన్ ఛార్జీలు భారీగా పెంచిన జగన్ సర్కార్, విద్యుత్ ఛార్జీల వడ్డనలో ఎక్కడా రాజీపడలేదన్నారు. వైసీపీ ఇప్పటి వరకు 7 సార్లు పెంచి, సర్‌చార్జీల పేరుతో మరింతగా వడ్డింపు వడ్డించిందన్నారు. విద్యార్థులకు ఇచ్చే ట్యాబుల్లో రూ. వెయ్యి కోట్ల అవినీతి చేశారన్నారు. నాడు నేడు పేరుతో స్కూల్స్‌కు రంగులు వేసి రూ. 3 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. జగన్ అన్న విద్యా దీవెనలో 7 లక్షల మంది విద్యార్థులకు కోత విధించారని పేర్కొన్నారు. మద్యం మీద వచ్చే డబ్బుతో జగన్ ప్రభుత్వం నడుస్తోందన్నారు. నాసిరకం మద్యంతో 30 వేల మందిని పొట్టన పెట్టుకున్న ఘనత జగన్ సర్కార్ దేనన్నారు. ఆరోగ్య శ్రీకి బడ్జెట్ లో నిధులు అంతంత మాత్రమే అన్నారు. తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్‌ను సైకో సర్కార్ రద్దు చేసిందన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రద్దు చేసి, 35 లక్షల పొదుపు గ్రూపులకు బడ్జెట్‌లో మొండిచేయి చూపారన్నారు. రైతు ప్రభుత్వం అని గొప్పలు చెబుతూ రైతు భరోసా లబ్ధిదారుల సంఖ్యను తగ్గించి రైతులను నిలువునా మోసం చేశారన్నారు. సున్నా వడ్డీ పంట రుణాలను 5లక్షల నుంచి 3లక్షలకు కుదించి రైతులకు ద్రోహం చేశారన్నారు. ఆక్వా రంగాన్ని అథఃపాతాళానికి తొక్కిన బుగ్గన, యూనిట్ విద్యుత్ పై రూ. 2 చొప్పున వడ్డించారన్నారు. ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణం పేరుతో బడా కాంట్రాక్టర్లకు దోచిపెట్టిన జగన్,జీఓ నం. 217 ద్వారా మత్స్యకారుల కడుపు కొట్టారన్నారు. నూలు, రంగులు, ముడిసరుకులపై సబ్సిడీలను రద్దు చేసి నేతన్న నేస్తం పేరుతో నేతన్నల బతుకుల్లో నిప్పులు పోసిందన్నారు. పేరుకే బీసీ సంక్షేమం.. సబ్ ప్లాన్ నిధులు రూ.75 వేల కోట్ల దారిమళ్లించి, 30పథకాలు రద్దుచేసిన ఘనత జగన్ ప్రభుత్వానిదేనని మండిపడ్డారు.

## మెప్మాలో 'సిట్' వేయండి

**మొదటి పేజీ తరువాయి** మహిళలను అడ్డుపెట్టుకొని కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు. డ్వాక్రా రుణాల పేరుతో దొంగ గ్రూపులను ఏర్పాటు చేసి బ్యాంకులను మోసం చేసి సుమారు రూ 100 కోట్లపైగా నిధులను స్వాహా చేశారని దుయ్యబట్టారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. నాలుగు బ్యాంకు పరిధిలో రూ 12 కోట్ల మేర నిధులు పక్కదారి పట్టాయని మాట్లాడారు, మరీ 43 బ్యాంకుల్లో ఇంకెంత నిధులు పక్కదారి పట్టాయో చెప్పకనే చెప్పారని ఎద్దేవా చేశారు. మేయర్ చెప్పినట్లు చూస్తే సుమారు రూ 120 కోట్ల మేర నిధులు గోల్ మాల్ అయ్యాయని అన్నారు. మెప్మాలో నిధులు కుంభకోణాన్ని నిగ్గు తేల్చాలంటే సిట్ వేయాల్సిందేనని డిమాండ్ చేశారు. సమగ్ర విచారణ చేసి అసలు దోషులను గుర్తించి చట్టపరంగా శిక్షించాలని కోరారు. మేయర్ గంగాడ సుజాత మొదటి నుండి క్రిమినల్ చరిత్ర అని వివరించారు. 2008లోనే విదేశాల నుండి విరాళాలు సేకరణ దుర్వినియోగంపై కేసు నమోదు అయ్యిందని, సిట్ విచారణలో దోషిగా తేల్చారని తెలిపారు. తర్వాత ఇటీవల మండువారిపాలెం రైతుల భూములను 7 ఎకరాలు కాజేయాలని చూసి విఫలం చెందిన తంతు ప్రజలంతా చూశారన్నారు. ఇంత క్రిమినల్ చరిత్ర ఉన్న మేయర్ గంగాడ సుజాత ప్రజలకు ఏమి న్యాయం చేస్తారో అర్థం కావడం లేదన్నారు. మెప్మా ప్రభుత్వ అధికారులను తప్పించాలని చూస్తున్నారని, బ్యాంకు అధికారులు, ఆర్పీలతో నిధుల గోల్ మాల్‌లో పాత్ర దారులంటూ మేయర్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మెప్మాలో జరిగిన నిధుల కుంభకోణంపై న్యాయ విచారణ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒంగోలు పరిధిలో సుమారు 46వేల మంది డ్వాక్రా మహిళలు బాధితులు మిగిలిపోయారన్నారు. వైసీపీ నేతల క్రిమినల్ ఉచ్చులో చిక్కుకున్న మహిళలకు టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. న్యాయ సహాయం కోసం మా పార్టీ కార్యాలయానికి రావచ్చని, మీకు అండగా నిలిచేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మీడియా సమావేశంలో పార్టీ నాయకులు ఎద్దు శశికాంత్ భూషణ్, బండారు మదన్, తిప్పరపల్లి రవితేజ, అబ్బూరి శ్రీనివాస్, గోగినేని రామారావు, కొల్లూరి చంద్ర పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తపల్లి సమీపంలో ఆగి ఉన్న ద్విచక్ర వాహనాన్ని మరో ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడ్డ వారిని స్థానికులు 108 వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులలో ఇద్దరు తాతి రెడ్డి పల్లి గ్రామానికి చెందిన రామయ్య,రోశయ్యగా మరో వ్యక్తి తిమ్మాపురానికి చెందిన వెంకటేశ్వర్లుగా పోలీసులు గుర్తించారు. జరిగిన రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు. గాయపడ్డ వారిలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉన్నట్లుగా వైద్యులు తెలిపారు.



## రైజ్‌లో రాష్ట్ర ఉన్నత విద్య విధానాలపై అవగాహనా సదస్సు






ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపంలో రైజ్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్ విద్యాసంస్థలో నేడు ఏపీ రాష్ట్ర ఉన్నత విద్యామండలి వారు మన రాష్ట్రంలో అమలుపరుస్తున్న విద్యా విధానాలపై విద్యార్థులకు అవగాహన సదస్సును గురువారం ఏర్పాటు చేసినట్లు కళాశాల సెక్రెటరీ శిద్దా హనుమంత రావు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ ఉపాధ్యక్షులు, రాష్ట్ర క్వాలిటీ ఎష్యురెన్సు సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ కే.రామమోహన రావు కళాశాలకు విచ్చేసి ఇంజినీరింగ్ నుంచి పై స్థాయి విద్య వరకు రాష్ట్రప్రభుత్వం వారు హయ్యర్ ఎడ్యుకేషన్ ద్వార అమలుపరుస్తున్న పలు విద్యా విధానాలు (విద్యార్థి నైపుణ్యాభివృద్ధి, ఇంటెర్న్‌షిప్స్, కమ్యూనిటీ సర్వీస్ప్రాజెక్టు), విదేశీ విద్యాలయాలతో పరస్పర ఒప్పందం లాంటి పలు అంశాలపై సమగ్ర వివరణ, ఎపిఎస్‌సిహెచ్ఇ మెసెంజర్ యాప్ ద్వారా విద్యార్థులు వ్యక్తిగత నైపుణ్యత, సెల్ఫ్ స్టడీ, కెరియర్ నిర్ధారణ అంశాలను గురించి వివరించారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ భాస్కర రావు తెలియ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హయ్యర్ ఎడ్యుకేషన్ సమిష్టిగా అందించిన పథకాల వలన విద్యార్థిగా తాము పొందిన విద్యా సౌకర్యాల గురించి, విద్యార్థులే స్వయంగా స్పందించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## గణేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తహశీల్దార్



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: రేపల్లె వైసిపి సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ ను చెరుకుపల్లి తహసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. గుల్లపల్లి లోని డాక్టర్ గణేష్ స్వగృహంలో ఆయనను కలిసి పూల మొక్కను అందజేశారు. ఎన్నికల్లో బదిలీల భాగంగా ప్రకాశం జిల్లా ఉలవపాడు నుండి తహసిల్దార్ బ్రహ్మయ్య బదిలీపై చెరుకుపల్లి వచ్చారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సేవలను సమర్థవంతంగా ప్రజలకు అందించాలని తహసిల్దార్ బ్రహ్మయ్య కు డాక్టర్ గణేష్ సూచించారు.

## ఆటో డ్రైవర్స్ కి రహదారి భద్రత పై అవగాహన సదస్సు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: 35 వ రహదారి భద్రత వారో త్సవాలు లో భాగంగా బాపట్ల జిల్లా రవాణాశాఖ ఆధ్వర్య ంలో డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్ నందు ఆటో డ్రైవర్స్ అం దరికి అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ అవగాహనా సదస్సు లో మోటార్ వాహన తనిఖీ అధికారి డి బి వి రంగారావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ర్యాష్ & నిర్లక్ష్య డ్రైవింగ్ చేయరాదని, పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికుల్ని ఎక్కించవద్దని, మరియు డ్రైవర్ ప్రక్కన ప్రయాణికులను కుర్చోనివ్వకూడదు, మద్యం సేవించి వాహనం నడపరాదు మరియు సెల్ ఫోన్ తో ద్విచక్ర వాహనం వినియోగించరాదు. ఈ కార్యక్రమమునకు మోటార్ వాహన తనిఖీ అధికారులు డి బి వి రంగా రావు, యెన్.ప్రసన్న కుమారి, సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారులు పి. అంకమ్మరావు, బి. కిషోర్ బాబు పాల్గొన్నారు.

# మళ్లీ స్వామిని గెలిపించుకుందాం: దామచర్ల సత్య



పొన్నలూరు, మేజర్‌న్యూస్: కొండపి నియోజకవర్గంలో ప్రజల్ని ఓటు అడిగే హక్కు ఒక్క తెలుగుదేశం పార్టీకె ఉందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య అన్నారు. మన గ్రామానికి మన సత్య కార్యక్రమంలో భాగంగా అయన శుక్రవారం పెద్ద వెంకన్నపాలెం, ఇప్పగుంట, చౌటపాలెం, మాలపాడు, తిమ్మపాలెం, భోగనంపాడు, రాజోలుపాడు, కె.అగ్రహారం పంచాయతీల్లో జరిగిన ఆత్మీయ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ ప్రజల్ని ఓటు అడిగే హక్కు తెలుగుదేశం పార్టీనికు ఉందన్న ఆయన నియోజకవర్గంలో అభివృద్ధికి బాటలు వేసిన ఘనత తెలుగుదేశం పార్టీ సొంతం అన్నారు. నాడు దివంగత మంత్రి పెద్దాయన దామచర్ల ఆంజనేయులు అభివృద్ధికి బాటలు వేస్తే ఎమ్మెల్యే స్వామి ఆ పరంపరను ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. గ్రామగ్రామాన సీసీ రోడ్ల నిర్మాణం, ప్రతి గ్రామానికి చెత్త సంపద కేంద్రాలు, మరుగుదొడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతలతోపాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత తెలుగుదేశం పార్టీ సొంతం అన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా స్వామిని గెలిపించారని అలానే 2024 ఎన్నికల్లో మళ్ళీ గెలిపించి హ్యాట్రిక్‌గా ఎమ్మెల్యేగా నిలపాలని కోరారు. ప్రస్తుతం వైసీపీ పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాక్షస పాలనకు చమరగీతం పాడి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 2024లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డాక మిగిలిన అన్ని సంక్షేమ పథకాలతోపాటు సంగమేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసి నియోజకవర్గ పరిధిలో అందరికీ సాగు-తాగునీరు అందించే బాధ్యత తెలుగుదేశం తీసుకుంటుందని తెలిపారు. మన గ్రామానికి మన సత్యన్న కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరినీ కలిసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివా సరావు, మాజీ అధ్యక్షులు మండవ ప్రసాద్, సీనియర్ నాయకులు కర్ణా కోటిరెడ్డి, పిల్లి వెంకటనారాయణ రెడ్డితోపాటు పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సచివాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నాగార్జున



కొల్లూరు, మేజర్‌న్యూస్: వైయస్సార్ ఆసరా పథకం ద్వారా డ్వాక్రా మహిళలకు ఆర్థికంగా చేయూత ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. గురువారం సాయంత్రం మండల కేంద్రమైన పోలీస్ స్టేషన్ పక్కన ఏర్పాటుచేసిన సభలో ఆయన తెలిపారు ఈ సభకు ఏరియా కోఆర్డినేటర్ లక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో మహిళలను అన్ని విధాల ఆదుకుందని,కొ ల్లూరు మండలంలో 13.08 కోట్లు డ్వాక్రా మహిళలకు ఆసరా ద్వారా తమ ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు.14 సంవత్సరాల చంద్రబాబు పాలనలో మహిళకు చేసిందేమీ లేదన్నారు. రానున్న ఎన్నికల్లో మీరంతా వేమూరు నియోజక వర్గ వైసీపీ పార్టీ ఇన్చార్జి అశోక్ బాబును గెలిపించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. మహిళ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆరున్నర వేలు అయ్యే రిజిస్ట్రేషన్ ఖర్చులు స్వయంగా ప్రభుత్వమే కట్టి ఉచితంగా చేస్తుందన్నారు. అనంతరం నూతనంగా నిర్మించిన కొల్లూరు సచివాలయం-3 నీ మంత్రి మేరుగ నాగార్జున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి వ అశోక్ బాబు, రేపల్లె మాజీ శాసనసభ్యులు దేవినేని మల్లికార్జునరావు, డి ఆర్ డి పి డి కృష్ణ, ఏరియా కోఆర్డినేటర్ లక్ష్మి, కొల్లూరు ఎంపిపి కమ్మెల నాంచారమ్మ, వైస్ ఎంపీపీ మురాల రాం బాబు, కొల్లూరు మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు సూర్యదేవర రామకృష్ణ, వేమూరుమార్కెట్ యార్డ్ చైర్మన్ ఉప్పు శిరీష, కొల్లూరు మండలం మాజీ ఎంపీపీ పెరికల పద్మారావు, కొల్లూరు జడ్పిటిసి సభ్యులు చొప్పరసుబ్బారావు, కొల్లూరు ఎంపీడీవో లక్ష్మీ కుమారి, కొల్లూరు పంచాయతీ కార్యదర్శి బి.మల్లికార్జున, కొల్లూరు మండల పరిధిలోని ఎంపీటీసీ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, వైసిపి నాయకులు, డ్వాక్రా యానిమేటర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పడమట పాలెం డొంక రోడ్డు కు చేపట్టిన మరమ్మతులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలంలోని కోనేటిపురం శివారు పడమట వారిపాలెం గ్రామానికి వెళ్లే డొంక రోడ్డు మరమ్మత్తులు నోచుకోక పాద చారులు కడుఇక్కట్లు ఎదుర్కొం టున్నారు. ప్రభుత్వాలు మారిన,ఈ రోడ్డు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడి గానే ఉంది. గతంలో మంత్రులు,మాజీ ఐఏఎస్ అధికారులు ఈ రోడ్డు మార్గంలో పయనిస్తున్న ఎవరూ పట్టి పట్టనట్టు వ్యవహరించారని పడమట పాలెం గ్రామస్తులు తెలియజేశారు. ప్రస్తుతం ఈరహదారికి ఎన్నికల సమయంలో వేమూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు దృష్టికి రాగా వెంటనే గోతులు పూడ్చేందుకు పార్టీ నాయకులను సమాయత్త పరిచారు.ఈ నేపథ్యంలో జెసిబి తో బుధవారం నుండి రోడ్డునుచదును చేస్తున్నారు.రోడ్డును చదును చేసిన అనంతరం రోడ్డుకు ఏ విధమైన మరమ్మత్తులు జరుగుతాయో వేచి చూడాలని ప్రజలు అనుకుంటున్నారు. ఇన్చార్జ్ అశోక్ బాబు చేపట్టిన ఈ పనుల పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు పనులను వైసీపీ నాయకులు పడమట శ్రీనివాసరావు, పడమట నాని, మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

# రైతుల సమస్యలను పరిష్కరించాలని వినతి



కనిగిరి, మేజర్‌న్యూస్: వ్యవసాయ రంగంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని గురువారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కనిగిరి నియోజకవర్గ సమితి కన్వీనర్ రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఆర్డీవో ఏవో కిషోర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ మౌలాలి, సిపిఐ జిల్లా మండల కార్యదర్శి జిపి రామారావు మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు సకాలంలో సాగునీరు అందక పోయిన రైతులు వ్యయ ప్రయాసలతో పంటలు పండించిన గిట్టుబాటు లేక నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, సబ్సిడీలో లేకపోవడంతో రైతులు ఆర్థికంగా చితికి పోతున్నార న్నారు. రైతులకు, కౌలు రైతులకు పూర్తిస్థాయిలో రుణా లు అందించడం లేదన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రైతు, కౌలు రైతులకు ఒకేసారి రూ.2 లక్షల వరకు అన్ని రకాల పంటల రుణాలను మాఫీ చేసి, కరువు, తుఫానుల వలన నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం, పంటల బీమా వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. వెలుగొండ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నిర్మించి, నిర్వాసితుల సమస్యలు పరిష్కరించి పునరావాసం కల్పిం చాలన్నారు. కనిగిరితో పాటు నియోజకవర్గంలో ఉన్న గ్రామా ల ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు చేప ట్టాలని కోరారు.పీసీపల్లి మండలాన్ని వెలిగొండ ప్రాజెక్టు పరిధిలో చేర్చాలని, పాలేటిపల్లి రిజర్వాయర్ పూర్తి అయిన ఆయకట్టు భూములకు నీటి కాలువలు ఏర్పాటు చేసి రైతులకు నీటిని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, ఏఐటియుసి నియోజకవర్గం అధ్యక్షుడు గుజ్జుల బాలిరెడ్డి, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, సిపిఐ నాయకులు ప్రసాద్, ఖాసీంవలి, సుబ్బారావు, కోటయ్య, అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మేలు కోసం పాటుపడే సిపిఐ(ఎం)ని ఆదరించండి: రాయల మాలకొండయ్య



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: శ్రద్ధ వైఖరితో రాష్ట్ర అభివృద్ధి కోసం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్ స్ట్ పోరాడుతుందని, ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య చూపిన మార్గంలో పయనిస్తూ సమాజంలో పేదరికము, ఆకలి చావులు, ఆత్మహత్యలు పోవాలని అనునిత్యం సిపిఎం కృషి చేస్తుందని మండల సిపిఎం పార్టీ నాయకులు రాయల మాలకొండయ్య అన్నారు. గురువారం వెలిగండ్ల మండలలో ఉద్యమ అభివృద్ధికి విరాళాలు సేకరించటం జరిగిందని, అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం పెరుగుతున్న ధరలతో తరుగుతున్న ఆదాయాలతో నిరుద్యోగంతో సామాన్యులు సతమత మౌవుతున్నారని కొద్దిమంది బడా బాబులు తప్ప తక్కిన ప్రజలందరూ రకరకాల ఇక్కట్లకు ఎదుర్కోవాల్సి వస్తుందని, విద్యుత్, పెట్రోలు డీజిల్ వగైరా ఛార్జీలు పెనుభారం అయ్యాయని, దళితులు గిరిజనులు మహిళలు మైనార్టీలు, ఇతర బలహీన వర్గాల నిర్లక్ష్యానికి దాడులకు గురవుతున్నారని, రైతులకు పెట్టిన పెట్టుబడికి గిట్టుబాటు కల్పించడం లేదని, ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ద్రోహన్ని ధైర్యంగా ఎండ గడుతూ, మన దేశ రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజల్ని సిపిఐ(ఎం) చైతన్యవంతం చేస్తుందని, రాష్ట్రంలోని అన్ని లౌకిక ప్రజాస్వామ్య శక్తులను ఐక్యం చేయడానికి ప్రయత్నిస్తుందని, ప్రకాశం జిల్లాలో ఎనుకబడ్డ ప్రాంత ప్రజలు ఎదురు చూస్తున్న వెలుగొండ ప్రాజెక్టు సాధన కోసం నిర్వాసి తుల హక్కుల కోసం, త్రిబుల్ ఐటీ మరియు నిమ్జ్ తదితర వాటికోసం నికరంగా పోరాడుతున్నదని జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న కరవు వలసల నివారణ కోసం సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం గిట్టుబాటు ధరలు, అన్నదాతల రక్షణ కోసం, కార్మిక హక్కుల కోసం, అట్టడుగునున్న కష్టజీవుల బ్రతుకు బాగుకోసం నిత్యం అనేక ఉద్యమాలను సాగిస్తుందని ఉద్యోగ, ఉపాధ్యా య, స్కీం వర్కర్స్, అసంఘటిత కార్మికులు, విద్యార్థి, యువజన మహిళా, మైనార్టీ హక్కుల రక్షణ కోసం పోరాడుతున్నదని ఆశా వర్కర్లు ఛలో విజయ వాడ కార్యక్రమాన్ని ప్రభుత్వ పరంగా పోలీసులు నిర్బంధించటం, అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు.

## బెంగుళూరులో ఉగ్ర జన్మదిన వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి టిడిపి ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం బెంగుళూరు నగరంలో తెలుగుదేశం యువనాయకుడు మన్నేపల్లి కార్తీక్ నాయుడు అధ్వర్యంలో మండలానికి చెందిన బెంగుళూరులో స్థిరపడిన టిడిపి నాయకులు అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి డాక్టర్ ఉగ్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఒకరి కొకరు తినిపించుకుని పలువురికి పంచిపెట్టారు. అనంతరం స్థానిక అనాధఆశ్రమం పాఠశాల విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర ప్రజల ఆదరాభిమానాలు ఆశీస్సులు పొంది నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలుపొంది ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి కార్తీక్, సమ్మన రమణయ్య, రవి, మోహనరెడ్డి, పి.బాలు, పలువురు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**తాడివారిపల్లిలో .....**



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: టీడీపీ ఇంచార్జి డా.ఉగ్ర జన్మదిన వేడుకలను మండలంలోని తాడివారిపల్లిలో టీడీపీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు మోటాటి సుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి సలోమాన్ రాజు, మండల క్లస్టర్ ఇంచార్జి కారేంపూడి వెంకటేశ్వర్లు, నాయకులు దారెడ్డి సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి తాల్లూరి రమణయ్య, మాల్యాద్రి, బొబ్బా నాగ భూపాల్ రెడ్డి, ఐటీడీపి నల్లబోతుల నాగారాజు, రంగస్వామి, వాలిచర్ల చిన్ని, పంతగాని నారాయణ, మహేష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: పేదలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందాయని శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు.కర్లపాలెం పంచాయితీ ఎం వి రాజుపాలెంలో కోన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 600 మంది పెన్షనదారులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ ,గ్రామ సర్పంచ్ నక్కా లలితకుమారి,మార్కెట్ కమిటీ చైర్మన్ డి.సీతారా మిరెడ్డి, మండల అధ్యక్షులు యల్లవుల ఏడుకొండలు, కో ఆప్షన్ సభ్యులు అమీర్ బేగ్ ,మాజీ కో ఆప్షన్ సభ్యులు తాజ్ ,ఎంపీటీసీ అసిఫ్ ,కంకిపాటి నాగరాజు ,అట్ల పెద్ద శ్రీనివాసరెడ్డి ,మందపాటి పరమానందకుమార్ ,అట్ల నాగేశ్వరరెడ్డి, యారం ఇస్సాకు ,పేరాల వెంకట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించండి: ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో వీరన్నబావి స్ట్రీట్‌లో శ్రీ సీతారాముల వారి ఆలయంలో ఆర్యవైశ్య సోదరుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డికి ఆర్యవైశ్య మహిళలు పూలవర్షం కురిపించి, పూలమాల శాలువాలు వేసి ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అశోక్ రెడ్డి వారితో మాట్లాడుతూ గతంలో తాను గిద్దలూరు పట్టణంలో ఎంతో అభివృద్ధి చేశానని, త్రాగునీటి సమస్యను పరిష్కరించానని, సిమెంట్ రోడ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, మంజూరు చేశానని, పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరికి సహాయం చేశానన్నారు. నేను ఎల్లప్పుడూ గిద్దలూరులోనే నివాసం ఉంటానని, మీ ఇంటి బిడ్డగా మీకు ఏ సమస్య వచ్చిన పరిష్కరిస్తానని, రాబోయే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ తనకు మద్దతుగా నిలిచి సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య నాయకులు చీతీరాల నాగార్జున, శివపురం అనంత రామయ్య, శివపురం వెంకటరామయ్య, చీతిరాల రవి, ప్రసాద్, విట్టా సుబ్బారావు, విట్టా రాజారావు, విట్టా సుబ్బరత్నం, దమ్మాల నాగయ్య, గంగిశెట్టి రామయోగయ్య, చీతీరాల ప్రభాకర్, నటుకుల శ్రీను, తుమ్మల పెంట శ్రీనివాసులు, ఊటుకూరి గోపాల కృష్ణ, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు బిల్లా రమేష్ యాదవ్, బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, కాపు నాయకులు దుత్తా బాల ఈశ్వరయ్య, మండ్ల శ్రీను, సుండీ వెంకట రమణ, ఆరవీటి సుబ్రహ్మణ్యం, గర్రె సాయినాధ్, ఆర్యవైశ్య సోదరులు మహిళలు పాల్గొన్నారు.

## వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన తహశీల్దార్ రవిబాబు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పంచాయతీ ఆది ఆంధ్ర కాలనీ వాసులు చనిపోతే కర్మకాండలు నిర్వహించుకొనుటకు పోవు డొంక ఆక్రమణకు గురైన నేపథ్యంలో ఆస్థలాన్ని మండల తహశీల్దార్ కె.రవిబాబు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ మేము గత కొన్ని తరాల నుంచి కర్మ కాండలు చేసుకొనుటకు ఈ డొంక నుంచే కార్యక్రమాలు నిర్వహించుకునే వాళ్ళం. ప్రస్తుతం ఈ డొంకను ఓరుగంటి రెడ్ల కులానికి చెందిన కొంత మంది వ్యక్తులు ఆక్రమించి మీరు ఇటు వైపు వెళ్ళుటకు వీలు లేదని చెప్పటం జరిగిందని తహశీల్దార్ దృష్టికి తెచ్చారు. తహశీల్దార్ మాట్లాడుతూ ఏదైనా సమస్య ఉంటే గొడవ పూర్వకంగా కాకుండా సామర స్యంగా పరిష్కరించుకుంటే ఏ సమస్య అయిన పరిష్కారం దొరుకుతుందని,ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైతే తప్పకుండా సంబంధించిన రికార్డులను పరిశీలిస్తామని మండల సర్వేయర్ ను పిలిచి ఆక్రమణకు గురైన భూమిని కొలవాలని సూచించారు. ఈ సమస్యను ఉద్దేశించి మహాజన సోషలిస్టు పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి రావినూతల ముత్తు మాదిగ మాట్లాడుతూ ఎన్నో తరాలుగా ఈ డొంక నుంచి కర్మ కాండలు చేసుకుం టున్న మాదిగలను డొంకను ఆక్రమించిన ఓరుగంటి రెడ్డి వర్గానికి చెందిన వ్యక్తులు భేదిరింపు ధోరణితో మాట్లాడ టం మంచి పద్ధతి కాదని ఈ సమస్య ఈలానే ఉంటే రెండు కులాల మధ్య వైరుధ్యం ఏర్పడి గొడవలకు దారి తీసే ప్రమాదం వుందని, తహశీల్దార్ ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని, కాని పక్షంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ నాయకత్వములో పోరాటం చేస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రావినూతల సతీష్, మండల కో కన్వీనర్ పున్నేపల్లి శ్రీనివాసులు మాదిగ, కరేడు గ్రామ అధ్యక్షుడు కరేటి ఏలియ, గడ్డం నవీన్, సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించి ఉన్నతస్థాయిలో రాణించాలని ఉచితంగా ట్యాబ్‌లు అందిస్తున్నట్లు విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని ఉపయోగించుకావాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఉప్పలపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేయడానికి అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలుచేసి విద్యాభివృద్ధికి పెద్దపీట వేసి అధికంగా నిధులు మంజూరుచేసి పాఠశాలల్లో మౌలికవసతులు కల్పించి విద్యార్థుల సంక్షేమానికి కృషిచేస్తున్నట్లు విద్యార్థులు ఉన్నతస్థాయిలో అన్నిరంగాల్లో రాణించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు ట్యాబులు అందజేశారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ వై.ప్రవీణ్ కుమార్, మండల వైసీపి నాయకులు పాలగుళ్ళ మల్లికార్జునరెడ్డి, బసివి చంద్రశేఖర్, బుడే సాహెబ్, నాయబ్ రసూల్, స్థానిక నాయకులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అతి వేగం ప్రమాదకరం

**- యం.వి.ఐ రవి కుమార్**



దర్శి, మేజర్‌న్యూస్: అతి వేగం ప్రమాదకరం అని, రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తే కొంతమేరా ప్రమాదాలు నివారించవచ్చు అని దర్శి యం.వి.ఐ రవి కుమార్ పేర్కొన్నారు. జాతీయ రోడ్ భద్రతా మాసోత్సవాలు భాగంగా కురిచేడు రోడ్డు లోని ఆటో స్టాండ్ వద్ద రోడ్డు భద్రత-మనందరి బాధ్యత అనే కార్యక్రమం లో భాగంగా గురువారం ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా యం.వి.ఐ మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదు,ఓవర్ స్పీడు వెళ్ళరాదు,రాంగు డైరెక్షన్లో వెళ్లకూడదు, అతివేగం ప్రమాదకరం, సర్వీస్ రోడ్ నుంచి మెయిన్ రోడ్డుకి ఎక్కేటప్పుడు ఒక నిమిషం ఆగి అటు ఇటు చూసుకొని వెళ్ళవలెనని కోరారు. వాహనంకు సంబంధించిన ఆర్‌సి, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పర్మిట్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఎంవిఐ పి.రవికుమార్ కోరారు.

# కృత్రిమ లేగ దూడల అభివృద్ధి, పెంపకంపై రైతులుకు అవగాహన



రేపల్లె, మేజర్‌న్యూస్: పశువుల కృత్రిమ గర్భధారణ పై పశుపోషకులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ హనుమంత రావు అన్నారు. మండలం పేటేరు గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్, రాష్ట్ర ప్రభుత్వ సంయుక్తంగా ఏర్పాటు చేసి జాతీయ కృత్రిమ గర్భధారణ, లేగ దూడల ప్రదర్శనా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ అంతరించిపోతున్న పశుసంపదను పరిరక్షించేందుకు ప్రభుత్వం వివిధ రకాల చర్యలు చేపట్టారని చెప్పారు. కృత్రిమ గర్భం ద్వారా పుట్టిన లేగ దూడలను ప్రోత్సహించటానికి పశు పోషకులు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రక్రియ ద్వారా వందకి తొంబై శాతం ఆడ దూడలు పుట్టే అవకాశం ఉందని అన్నారు. జాతీయ ఉచిత కుటుంబ గర్భధారణ కార్యక్రమం నాలుగవ విడత జరుగుతున్న నేపద్యంలో ఏప్రిల్ నుండి జులై 31 వరకు పశువులకు కృత్రిమ గర్భధారణ ఉచితంగా చెయ్యటం జరుగుతుదని తెలిపారు. పశు జాతిని సక్రమంగా అభివృద్ధి చేసేందుకు సేమన్ ఇంజక్షన్ రెండు దఫాలుగా ఇవ్వటం ఒక పద్ధతి అన్నారు. ఆవుల్లో ఒంగోలు జాతి, గిరి జాతి, పుంగనూరు జాతి పిండాలు ప్రవేశ పెట్టటం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నట్లు చెప్పారు. అంతరించి పోతున్న దేశీయ గో జాతిని సంరక్షించేందుకు జిల్లాలోని అద్దంకి, రేపల్లె మండలాలలో రూ. 30 లక్షలతో రెండు సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో రూ. 15 లక్షల సబ్సిడీ ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుడు తన వాటా క్రింద రూ. 6 లక్షలు చెల్లించాలని తెలిపారు. ఈ పథకం కింద 20 ఆవులు, ఒక కోడె దూడ ను ఇస్తారని చెప్పారు. పంచాయతీ వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ కనపర్తి రవికిరణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయంతో పాటు పశు పోషణకు కూడా అధిక ప్రాధాన్యతిస్తూ పశువులను తమ సంతానం లాగా చూసుకుంటూ వాటికి పుట్టిన లేక చూడను చూసి మురిసిపోతుంటారని అలాంటి వారిని ప్రోత్సహించడానికి ఇలాంటి పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం గెలుపొందిన ప్రథమ బహుమతి డొక్కు రామాంజనేయులు ద్వితీయ బహుమతి సొంటి రామకృష్ణ తృతీయ బహుమతి వెన్నకోట ప్రభాకర్ కు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ తెనాలి డాక్టర్ వైకేదారేశ్వర్, నిర్ణీతలుగా డాక్టర్ ఎం నాగేశ్వరావు, డాక్టర్ రోషన్ బేగ్, డాక్టర్ హేమ ప్రియ, డాక్టర్ లక్ష్మీ రంజిత వ్యవహరించారు. మండల పశు వైద్యులు డాక్టర్ మీనాక్షి దేవి.పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ నరేంద్ర మండల పశువైద్యాధికారి డాక్టర్. ప్రవీణ్ కుమార్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు రావు లక్ష్మీ నెహ్రూ ప్రభాకర్, రైతులు పాల్గొన్నారు..

# ఘనంగా ఉగ్ర జన్మదిన వేడుకలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని అమరావతి గ్రౌండ్‌లో కనిగిరి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి 51వ జన్మదిన వేడుకలు టీడీపి శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. 51 కేజీల కేకును కట్ చేసి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. టీడిపి నాయకులు, కార్యకర్తల సహకారంతో 40 తోపుడు బండ్ల కొనుగోలు చేసి అవసరమైన వీధి వ్యాపారులకు అందజేసి పట్టణంలోని ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించారు.ట్రైసైకిల్ ,సైకిళ్ళు ,బధిరుల పాఠశాలలో కుర్చీలు పంపిణీ చేశారు. పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపి పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులురెడ్డి, పట్టణ యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మండల పార్టీ అధక్షులు నంబుల వెంకటేశ్వర్లు, పిచ్చాల



శ్రీనివాసులురెడ్డి, నాయకులు బేరి పుల్లారెడ్డి, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, కె.ఇంద్రభూపాల్ రెడ్డి, సైకం మాలకొండారెడ్డి, గుడిపాటి ఖాదర్, కాసుల శ్రీరాములు యాదవ్, గోనా ప్రతాప్, బుల్లా బాలబాబు, సిహెచ్ తిరుపాలు, కోటా సురేష్, మారుతి, రవి, రిజ్వాన్, కరణం అరుణ, వాజిదా, తులసి, పార్వతి, దొరసాని, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.





# ఉచిత కుట్టుశిక్షణను ప్రారంభించిన ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నడుస్తున్న ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో ఇప్పటికే రెండు బ్యాచ్ లలో 120 మందికి శిక్షణ ఇచ్చారు. తాజాగా 3 వ బ్యాచ్ లో మరో 120 మందికి శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని గురువారం టిడిపి



కార్యాలయం ఆవరణలో ఇంటూరి నాగేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇదివరకే రెండు బ్యాచ్ లలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లతోపాటు ఉచితంగా కుట్టు మిషన్లు కూడా అందజేశామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న మంచి ఉద్దేశంతో కుట్టు శిక్షణ కేంద్రాన్ని మొదలుపెట్టామని, మంగళగిరిలో నారా లోకేష్ గారు నిర్వహిస్తున్న స్త్రీ శక్తి కార్యక్రమమే ఇందుకు స్ఫూర్తి అన్నారు. కార్యక్రమంలో దామా మల్లేశ్వరరావు, ముచ్చు శ్రీను, షేక్ రఫీ, చిలకపాటి మధుబాబు, కూనం నరేంద్ర, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ సలాం, చుండూరి శ్రీనివాసులు, పులి నాగరాజు, దారం విజయకుమార్, సవిడిబోయిన సాయి, ముప్పవరపు వేణు, అత్తంటి శివకృష్ణ పాల్గొన్నారు.

# అచ్చెన్నాయుడున్ని కలిసిన చంద్రమౌళి

చీరాల, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చం నాయుడిని బాపట్ల జిల్ల టిడిపి అధికార ప్రతినిధి అయిన మాజి జడ్పిటిసి గుద్దంటి చంద్రమౌళి కలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం గుద్దంటి చంద్రమౌళి అచ్చం నాయుడుని మర్యాద పూర్వకంగా కలుసుకుని, వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుద్దంటి చంద్రమౌళి మాట్లాడుతూ చీరాల ఎమ్మెల్యే టిక్కెట్టు తనకు ఇప్పించాలని కోరుతూ



ధరఖాస్తును అచ్చం నాయుడుకి అందజేశానని తెలిపారు. అచ్చం నాయుడుని కల్సిన వారిలో చంద్రమౌళితో పాటు గుర్రం వెంకటేశ్వర్లు, అందే ఉమామహేశ్వరరావు, అవ్వారు సాంబయ్య, యర్రాకుల ప్రసాద్, విన్నకోట జగదీష్, సయ్యద్ ముతహార్, సేలం దేవరాజ్, సాధు లక్ష్మయ్య, గుర్రం తిరుమలేశ్వరరావు, కొప్పు రంగారావు, సూరగాని చెన్న కేశవులు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# పూణేలో టిడిపి, జనసేన ఘనంగా ఉగ్ర జన్మదిన వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహారాష్ట్రలోని పూణే నగరంలో మండలానికి చెంది స్థిరపడిన టిడిపి జనసేన నాయకుల అధ్వర్యంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు సమకూర్చిన కేకును టిడిపి జనసేన నాయకులు కటింగ్ చేసి ఒకరికొకరు పంచుకున్నారు అనంతరం మాట్లాడుతూ గతంలో శాసనసభ్యునిగా నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ది చేసిన డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ప్రజల ఆదరాభిమానాలు ఆశీస్సుల సుఖసంతోషాలతో ఉండి ప్రజలకు మరిన్ని సేవలు అందించి ఉన్నతపదవులు పొందాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు ఆర్.కె.వలి, గూడంశెట్టి రవికుమార్, షేక్ ఖలీల్, యారవ వెంకటేష్, మలిని, నాయబ్, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

# 3వ వార్డులో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం

కందుకూరు,మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణం 3 వ వార్డు దుర్గమ్మ గుడి ఏరియాలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి



నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ 6 పథకాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీచేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ వైసీపీ నేతలు విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడుతున్నారని, దుర్మార్గపు పాలనకు ముగింపు పలకాలంటే, రాబోయే ఎన్నికల్లో టిడిపిని బలపరచాలన్నారు. వార్డులో ప్రధానంగా సైడ్ కాలవలు, రోడ్ల నిర్మాణం గురించి స్థానికులు నాగేశ్వరరావు దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షులు పువ్వాడి కోటయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సిఐని సన్మానించిన కరీముల్లా బేగ్



పొదిలి,మేజర్‌న్యూస్ : పొదిలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా మల్లిఖార్జునరావు బాద్యతలు స్వీకరించారు. హబీబుల్లా బేగ్ స్వచ్చంద సంస్థ చైర్మన్ కరీముల్లా బేగ్ సిఐని మర్యాద పూర్వకంగా కలిశారు. పూలదండ, శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా సంస్థ తరుపున చేస్తున్న పలు సేవల గురించి సిఐ మల్లిఖార్జున దృష్టికి తీసుకవెళ్ళారు. కార్యక్రమంలో న్యాయవాది షబ్బీర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు మూసాజానీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2కు సమయం ఇవ్వండి: ఎమ్మెల్సీలు

కందుకూరు, మేజర్‌న్యూస్: గ్రూప్ 2 పోటీ పరీక్షలకు ఉద్యోగార్థులకు తగినంత సమయం ఇవ్వాలని ప్రభుత్వాన్ని తెలుగు దేశం పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ లు డా కంచర్ల శ్రీకాంత్ , వేపాడ చిరంజీవి మరియు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి డిమాండ్‌చేశారు. తెలుగు దేశం పార్టీ పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి సభ్యులు డా కంచర్ల శ్రీకాంత్ , వేపాడ



చిరంజీవి మరియు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి లు ఏపీపీఎస్సీ కార్యాలయం నందు ఏపీపీఎస్సీ ఛైర్మన్ కు పోటీ పరీక్షల సన్నద్ధకి తగిన సమయం ఇవ్వాలని వినతి పత్రం అందించారు. ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 2 ఉద్యోగ నోటిఫికేషన్ నందు ప్రేపరషన్ కి తగిన సమయం ఇవ్వకపోవడం తో ఉద్యోగార్థులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు మరియు గత 5 సంవత్సరాలుగా నోటిఫికేషన్ లు లేకపోవడం తో నిరుద్యోగ యువత, జీవనోపాధి కోసం వివిధ ప్రైవేట్ కంపెనీలలో ఉపాధి పొందవలసి వచ్చింది. చిరుద్యోగులు అయిన టీచర్లు మరియు సచివాలయ ఉద్యోగులు కూడా తీవ్ర పని ఒత్తిడి కారణంగా ప్రిపేర్ అవ్వలేకున్నరని, అంతేకాక గత నోటిఫికేషన్ ల నందు పరీక్ష కి నోటిఫికేషన్ కి మధ్య కనీసం 4 నెలల సమయం ఉండేదని కానీ ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్ లో ప్రేపరషన్ కి కొద్ది సమయం మాత్రమే ఇవ్వడంతో 5 లక్షల మంది నిరుద్యోగులు చాలా నష్టపోతున్నారు ,కావున కమిషన్ వెంటనే స్పందించి ప్రిలిమినరీ పరీక్ష నీ 40 రోజులు వాయిదా వేసి ప్రిపరేషన్‌కు తగినంత సమయం ఇవ్వవలసినదిగా ఎమ్మెల్సీ లు కోరారు.

# ఘనంగా ఉగ్ర 51వ జన్మదిన వేడుకలు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయం నందు గురువారం కనిగిరి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి 51వ జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, వారి దంపతులు రజిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా కేక్ కటింగ్ నిర్వహించి ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ ఉగ్ర




నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉగ్ర అన్న ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అలానే 2024 రాబోయే ఎన్నికల్లో అత్యధిక భారీ మెజార్టీతో గెలుపొందాలని సర్వమత ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, వారి దంపతులు ప్రేమలత దేవిరెడ్డి, రఘునాథ కాశిరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, ఆర్.టి.ఆర్గాయం రామిరెడ్డి కందుల వెంకట సుబ్బారెడ్డి చావలి వెంకటేశ్వర్లు, చీకటి వెంకట సుబ్బయ్య, విద్యా కమిటీ చైర్మన్ సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, కోటపాటి శేషయ్య, సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి మోర శశికాంతరెడ్డి, కూరాకుబాల నారాయణ యాదవ్, పెంచికల రామకృష్ణ, యలనాటి చిన్నకోటయ్య, బలసాని కోటయ్య బలరాం పగడాల శ్రీరాములురెడ్డి,మల్లెల తిరుపతయ్య, దారా తిరుపతయ్య, ఆర్నురి చెన్నయ్య, జనసేన వెంకట్రావు, గట్లా కృష్ణారెడ్డి, శ్రీరాములురెడ్డి చిన్నపురెడ్డి గంటా ఆదినారాయణరెడ్డి దేవి రెడ్డి రాజా రామిరెడ్డి, గంటా హరినాద్ రెడ్డి, గుమ్మ కొండయ్య, ముక్కు శ్రీనివాసులురెడ్డి, కాటేపల్లి చిన్న ఆవులయ్య, మల్లయ్య, అనంతారెడ్డి, ముక్కు వెంకటేశ్వర రెడ్డి, బూచి రామకోటిరెడ్డి, బూసి చిన్న కోటిరెడ్డి, దారా నారాయణ, గాయం సుధాకర్ రెడ్డి, చింతలచెరువు, శ్రీనివాసరెడ్డి, చింతగుంట్ల, ప్రభుదాసు, కొమ్మర్ల అచ్చయ్య, ఆచారి దుగ్గెంపూడి అంకిరెడ్డి, కట్ట రాంబాబు, రాబర్టు, గట్ల కృష్ణారెడ్డి, కుందురు శ్రీరామ్ రెడ్డి, శ్యామల పుల్లారెడ్డి, కావేటి నారాయణ, వెంకటేశ్వర రెడ్డి, పగడాల వనజ మాలపాటి తిరుపతిరెడ్డి, ముక్కు కోటిరెడ్డి బత్తుల నాగేశ్వరరావు రెడ్డి మందలపు అనంతరెడ్డి మువ్వ రాజేంద్ర, సుంకిశాల రీగన్, మల్లెబోయిన పెద్దన్న, తాతిరెడ్డి తిరుపతిరెడ్డి, జిలాని, కొదమల రవికుమార్, కనకరాజు, తదితర తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా - చైర్మన్ పిచ్చయ్య



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నగర్ పంచాయతీ పరిధిలోని సమస్యలు పరిష్కరానికి కృషి చేస్తన్నాని చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. నగర పంచాయతీలోని 19వ వార్డులో అధికారులతో కలసి చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పర్యటించారు. ఈ సందర్భంగా పంచాయతీ అధికారులు డిఈ రహీం, ఎఈ శ్రీనువాస్‌తో కలిసి సైడ్ డ్రైన్స్ నిర్మాణం కొరకు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దారం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అభిమానులతో యాత్ర 2 సినిమా చూసిన బూచేపల్లి



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శివ శంకర్ థియేటర్‌లో యాత్ర 2 సినిమాను బూచేపల్లి కుటుంబం అభిమానులు కలసి చూశారు. మూవీ విడుదల సందర్భంగా పార్టీ కార్యకర్తలు నాయకులతో ప్రకాశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి సినిమా చూశారు.

## ప్రజా సంఘాల నాయకులు అరెస్ట్



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ప్రజా సంఘాల నాయకులు స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో ఉంచారు. ఆశ వర్కర్ల డిమాండ్ల పరిష్కారం కోసం గురువారం జరుగుతున్న ఛలో విజయవాడ కార్యక్రమానికి వెళ్ళకుండా ఎక్కడికక్కడ ఆశా వర్కర్లను, ప్రజాసంఘాల నాయకులను ముందస్తు అరెస్టు చేసి ముండ్లమూరు పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. ఆశా వర్కర్స్ నాయకురాలు కత్తి తిరుపతమ్మ, వెల్లంపల్లి ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక నాయకులు పంట ఏడుకొండలు, రైతు సంఘం నాయకులు బోడపాటి హనుమంత రావు, స్థానిక పోలీస్ స్టేషన్లో ఉంచారు.

## గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం వెదుళ్ళపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు దేవరకొండ రాము ఆధ్వర్యంలో గురువారం గర్భిణీ స్త్రీలకు పండ్లు, బిస్కెట్లు వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది. దేవరకొండ రాము మాట్లాడుతూ మా సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తా మనీ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మానస ప్రియదర్శిని, డాక్టర్ వైష్ణవ కృష్ణ పి.హెచ్.సి సిబ్బంది డి. ప్రసాద్, పి. పద్మ, జి. రేపకా, ఎన్ టి ఎఫ్ సభ్యులు ఉయ్యాల శివకామేశ్వరి, వి. వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులు దాడులు

- 205 కేసులు నమోదు
- రూ.6 లక్షల 2 వేల 2 వందలు అపరాధ రుసుము విధింపు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు మండలంలో గురువారం ఏపీ సిపిడిసిఎల్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది మూకుమ్మడిగా విద్యుత్ దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 2,383 విద్యుత్ మీటర్లను వీరు తనిఖీ చేశారు. అదనపు లోడు నిమిత్తం 197 కేసులు నమోదు చేసి రూ 5 లక్షల 63 వేల 2వందలు అపరాధ రుసుమును విధించారు. 4 విద్యుత్ సౌర్యం కేసులకు రూ.37 వేలు పెనాల్టీలు, మాల్ ప్రాక్టీస్ నాలుగు కేసులకు రూ 6 వేలు పెనాల్టీలను విధించారు. మండలంలో 205 కేసులు నమోదు చేసి రూ6 లక్షల 2 వేల 2 వందలు అపరాధ రుసుంను విధించారు. ఈ దాడులలో ఏపీసిపి డిసిఎల్ ఒంగోలు పి.శ్రీనివాసరావు, డిపిఇ ఇది టి.శ్రీనివాసులు, ఒంగోలు డిఇఇలు ఆర్.మోహన్ రావు, టి.శ్రీని వాస రావు, సంతనూతలపాడు ఇన్చార్జ్ ఎఇపిఈ పి.సంతోష్ రావు, సంతనూతలపాడు జేఈ బి.పూర్ణిమ ప్రియ దర్శిని, డిపిఈ ఎఇలు పి.మౌలాలి, సిబ్బంది పాల్గొన్నారు.

# ముండ్లమూరు వైకాపాలో వర్గ పోరు

- బూచేపల్లి ప్రచారంలో కన్వినర్, పలువురు సర్పంచ్‌లు
- మద్దిశెట్టి వర్గీయులు బూచేపల్లి కార్యక్రమలకు దూరం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బూచేపల్లి, మద్దిశెట్టి వర్గీయలు మధ్య పచ్చ గడ్డి వేస్తే బగ్గు మనే విధముగా తయారు అయ్యింది. ఇరు వర్గాల మధ్య రోజు రోజుకు అంతర్యం పెరిగి పోతుంది. దర్శి నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్, మాజీ ఎమెల్యే బూచేపల్లి శివ ప్రసాద రెడ్డి మన గ్రామం మన శివన్న కార్యక్రమం చేపట్టి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా పసుపు గళ్ళ పంచాయతీ లో శివ ప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన మండల వైకాపా కన్వీనర్ బిజ్జం సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ వరగని సుందరరావు, యంపిటిసి దాసరి అంజయ్య పాల్గొనక పోవటం తో హాట్ టాపిక్ అయ్యింది. మండలం లోని మద్దిశెట్టి వర్గం ఈ ప్రచారంలో పాల్గొనలేదు. ఇరు వర్గాలు మధ్య సక్యత కుదురుతుందో లేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# జగన్ హయంలో దళితులపై దాడులు

దర్శి, మేజర్‌న్యూస్: జగన్ ప్రభుత్వ హయాంలో దళితులు పై దాడులు, అత్య చారాలు, మన భంగాలు, శిరో ముండనలు పెరిగాయాని బిసిసంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు వెంకటేశ్వర్లు, రాష్ట్ర దళిత సేన నియోజకవర్గం అధ్యక్షులు జి. ప్రేమ్ కుమార్ అన్నారు. కోడికత్తి శ్రీను కేసులో బెయిల్ మంజూరు కావడంతో ప్రజా సంఘాలు హర్షం వ్యక్తం చేశారు.దర్శి గడియార స్తంభం సెంటర్లో రాష్ట్రదళితసేన, ప్రజాసంఘాల నాయకులు బాణసంచాలు కాల్చి హర్షం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రదళిత సేన దర్శినియోజకవర్గ అధ్యక్షులు. జి.ప్రేమ్ కుమార్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవర వెంకటేశ్వర్లుమాట్లాడుతూ రాష్ట్రంలోప్రకాశం జిల్లాలో ప్రారంభమై దళితులపై దాడులు అత్యాచారాలు మానభంగాలు శివమండలం చేయడంతో పాటు కోడికత్తి శ్రీను గత పది రోజుల నుంచి సెంట్రల్ జైల్లో నిరాహార దీక్ష చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా దళిత సంఘాల ఆందోళన, ఉద్యమాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహానాడు ప్రకాశంజిల్లా అధ్యక్షులు గట్టుపల్లి ప్రసాద్, రాష్ట్ర దళితసేన దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, రాచపూడి మోషే, జ్యోతి చినబ్రహ్మయ్య, టిడిపి లీగల్ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు పరిటాల సురేష్ మద్దతు తెలియజేశారు.

## అన్ని జూనియర్ కళాశాల సైన్స్ అధ్యాపకుల సమావేశం






బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాల సైన్స్ అధ్యాపకులైనటువంటి ఫిజిక్స్ కెమిస్ట్రీ బోటనీ జువాలజీ లెక్చరర్లు మరియు అన్ని కళాశాలల ప్రధాన ఆచార్యులు ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ సంబంధించి ఓరియంటేషన్ తరగతి ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలు చేరాలలో ఈరోజు జరిగింది. ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఈనెల 11వ తేదీ నుండి 20వ తేదీ వరకు రెండు స్పెల్లో జరుగుతున్నందున పరీక్ష విధుల్లో పాల్గొన్నారు. యొక్క విధులను తెలియజేయుట కొరకై ఈ శిక్షణా తరగతులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిసి కన్వీనర్ డివి ఈవో శ్రీ ఎర్రయ్య గారు చీఫ్ సూపర్నెంట్స్ బిఫోర్ ఎగ్జామినేషన్ ఎగ్జామినేషన్ జరుగుతున్న సమయం ఎగ్జామినేషన్ తర్వాత తీసుకోవలసిన విధులను గురించి చర్చించారు. మిగతా డిఈసి సభ్యులైన సతీష్ గారు సుధాకర్ గారు ప్రాక్టికల్ ఎగ్జామినర్స్ ఎలాగూ ప్రాక్టికల్ నిర్వహిం చాల్సింది సిసిటివి పర్యవేక్షణలో జరుగుతున్నందున టెక్నాలజీని ఉపయోగించి మార్కులు ఎలాగూ పొందుపరచాలో విషయాలను క్షుణ్ణంగా తెలియజేశారు తదనంతరం ప్రకాశం జిల్లా ఆర్ఐఓ శ్రీ సైమన్ విక్టర్ గారు ఈ సంవత్సరం కొత్తగా ప్రవేశపెట్టిన టెక్నాలజీని ఉపయోగించి విద్యార్థుల యొక్క మార్ కులను ఎలాగూ పొందుపరచాలో సులభతరంగా చేసే విధానాన్ని వారు వివరించారు ఈ కార్యక్రమంలో అన్ని కళాశాలల ప్రిన్సిపాల్ మరియు సైన్స్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## ట్యాంకర్‌ల ద్వారా మంచి నీటి సరఫరా



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని లంకోజనపల్లి, వెంకటాపురం, గనేశ్వరపురం, కొత్త వెంకటాపురం గ్రామాలకు మంచి నీరు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు దర్శి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకుకెళ్లారు. వెంటనే స్పందిం చి అధికారులకు ఆ గ్రామాలకు మంచి నీరు అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఆ గ్రామాలకు గురువారం ట్యాంకర్‌ల ద్వారా నీళ్ళు పంపిణీ చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



వేమూరు(భట్టిప్రోలు),మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదంలో వొ వ్యక్తి మృతి చెందిన సంఘటన వేమూరు మండలం జంపని గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది.ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం మండలంలోని జంపని సినిమా హాల్ వద్ద ఏపీ 16/5599 నెంబర్ గల డీసీఎం, పల్సర్ బైకును ఢీకొట్టిన నేపథ్యంలో బైక్ పై వస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పల్సర్ బైకుకు నెంబరు లేదు.చనిపోయిన వ్యక్తి ముస్లిం మైనారిటీ కి చెందిన షేక్ రాహుల్(35)గా తెలియ వచ్చింది. అతని తండ్రి రసూల్ భాష.మృతుని స్వగ్రామం ప్రకాశం జిల్లా పేరాలకు చెందినట్లుగా గుర్తించారు.ఈ విషయాన్ని వేమూరు పోలీస్ స్టేషన్ కు తెలియపరిచినట్లు వారు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటానికి అండగా నిలవాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో ప్రతీ ఒక్కరూ అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు మక్కెన థామస్ అన్నారు. ప్రస్తుతం సుప్రీం కోర్టులో జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ వాదనలు విపిస్తున్న తరుణంలో అక్కడకు వెళ్లిన రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్యకు జాతి తరుపున ప్రత్యేక ఉద్యమ అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. బిల్లా చెన్నయయ్య నాయకత్వంలో ఏపీలో జాతి ప్రయోజనాల కోసం, హక్కుల కోసం ప్రతీ ఒక్కరూ స్పందిస్తూ ఉద్యమ బాటలో ప్రయణించాలని పేర్కొన్నారు.

## 'బోడె రామచంద్ర యాదవ్‌ను అడ్డుకోవడం సిగ్గు చేటు'

ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ చేసే ప్రతీ కార్యక్రమానికి పుంగనూరులో అడ్డుకోవడం పిరికిపంద చర్య అని ఒంగోలు న్యాయవాది నర్రావుల శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. గురువారం పత్రికా ప్రకటన ద్వారా ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఒక బహుజన నాయకుడు ప్రజ్జలోకి బలంగా వెళ్ళుతుండడం ఓర్వలేక ఇటువంటి పిరికిపాంద చర్యలు పోలీసులను అడపెట్టుకొని చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారు. రాబోవు రోజుల్లో బహుజనులు వారికీ ఓటు ద్వారా బుద్ది చెబుతారని హెచ్చరించారు. పార్టీ కోసం మెంబర్షిప్ డ్రైవ్ చేసిన కార్యకర్తలకు పార్టీ కిట్స్ పంచేందుకు పూర్తి బిల్స్, వే బిల్స్ అన్ని చట్ట పరంగా వున్నా పోలీసులు వాటిని సెజ్ చేయడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో గాలం బలరాం, తోక వీరయ్య, అంగిరేకుల కోటయ్య, మర్రి శ్రీను, ప్రదీప్, నర్వేన్ పాల్గొన్నారు.

# రాచర్లలో బిజెపి బృందం 'పల్లెకు పోదాం'



రాచర్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రాచర్ల గ్రామంలో భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు శివా రెడ్డి ఆదేశాల మేరకు పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటి ఇంటికి వెళ్ళి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ఎంత వరకు లభిదారులకు అందాయి, అందని లబ్ధిదారులు కేంద్ర పథకాలు అప్లయ్ చేసుకోవాలి అని, రాష్ట్ర ప్రభుత్వం తనవిగా తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారు. ముఖ్యంగా పేదల సంక్షేమం కోసం విశ్వకర్మ కౌసల్య యోజన, ఉజ్వల యోజన, జల జీవన్, ఉచిత రేషన్, ఆయుష్మాన్ భవ, సుకన్య సంవృద్ధి యోజన, కిసాన్ సంవృధి యోజన, ప్రధాన మంత్రి ఆవాస యోజన పథకాలు, పేదల జీవన విధానం అభివృధి చెందడానికి ఎంతో దోహదం చేశాయి. పేదరికం లేని భరత ప్రపంచంలో అతిపెద్ద అభివృధి చెందిన దేశంగా అవతరించడం కోసం నరేంద్ర మోడీ ఎంతో పాటుపడం జరిగింది. రాబోయే 2024 ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి తమ అమూల్య మైన ఓటును వేసి అఖండ విజయం అందించాలని ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు,గిద్దలూరు పట్టణ బిజెవైయం అధ్యక్షులు అలపాటి సాయి చరణ్, రాచర్ల మండలం అధ్యక్షులు రాజ్ గోపాల్ రెడ్డి, గిద్దలూరు అసెంబ్లీ ఎస్సీ మోర్చా ఇంఛార్జి బండారు జయ ప్రసాద్, గిద్దలూరు పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఎస్కె ఖాదర్ వలీ, గిద్దలూరు పట్టణ ఉపాధ్యక్షులు రమణ పాల్గొన్నారు.

# పదిలో ప్రతిఒక్కరూ ఉత్తీర్ణత సాధించాలి



కొండపి, మేజర్‌న్యూస్: 2023-24 విద్యా సంవత్సరంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులు ప్రతి ఒక్కరు ఉతిర్ణత సాధించాలని కె.ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.ససన్నకుమార్ అన్నారు. గురువారం పాఠశాల ఆవరణలో 10వ తరగతి విద్యార్థుల చే సరస్వతి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులనుదేశించి మాట్లాడారు. చదువు విలువ తెలిసినవాళ్ళు, జీవితంలో రాణిస్తారని సూచించారు. 25 ఎళ్ళు కష్టపడి చదివితే మిగిలిన 75 ఏళ్ళు జీవితం ఆనందంగా ఉంటుందని హితావు పలికారు. కష్టపడి చదివి విద్యార్థుల జీవితాలో ఆనందపు వెలుగులు నిపుకోవాలని. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. నేడు అనేక రంగలో రాణిస్తున్న ఎందరో మేధావులు ఈ గ్రామీణ ప్రాంతం నుంచి తయారైనా వారేనని అటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని జీవితం లో రాణించాలని, పాఠశాల విద్యాకమిటి చైర్మన్ రాఘవేంద్రశర్మ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి

## - చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధికి చేసేందుకు సహకరించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. గురువారం తాడేపల్లిలోని పురపాలక శాఖ కార్యాలయంలో మంత్రివర్యులు డాక్టర్ ఆదిములపు సురేష్‌ను కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన పనులకు కాంట్రాక్టర్లకు పాత బిల్లులను సకాలంలో చెల్లించేందుకు సహకరించాలని కోరారు. చేసిన పనులకు బిల్లులు సకాలంలో రాక వడ్డీలకు మరింత భారం ఏర్పడుతుందన్నారు. కాంట్రాక్టర్స్‌కు రావాల్సిన పాత బిల్లులు సకాలంలో చేయాలని మంత్రి సురేష్‌ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించి పాత బిల్లులను పునరుద్ధీకరించుటకు చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. మున్సిపాలిటీకి మంజూరైన నిధులతో పట్టణాన్ని సుందరంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్ని ప్రోత్సహించేందుకే విద్యోన్నతి ఫౌండేషన్



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులను ప్రోత్సహించేందుకు విద్యోన్నతి ఫౌండేషన్ ఏర్పడిందని ఫౌండేషన్ డైరెక్టర్ ధూళిపాళ్ల వీరనారాయణ అన్నారు. పట్టణంలోని పట్టణ అభివృద్ధి కమిటీ కార్యాలయం వద్ద బ్రోచర్ ను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల చదువుకు ఉపయోగ కరంగా ఆర్థిక సహాయాన్ని అందించేందుకు పదవ తరగతి చదివే విద్యార్థులకు ఈనెల 11వ తేదీన పరీక్షలు నిర్వహించనుందన్నారు. ఆ మేరకు అద్దంకి, పంగులూరు, ఇంకొల్లు మండలాల్లోని మొత్తం 24 ప్రభుత్వం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ అర్హత పరీక్ష రాసేందుకు పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు.అద్దంకి మండల విద్యార్థులకు పట్టణంలోని ప్రకాశం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 11వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు.మండలానికి ఐదుగురు విద్యార్థుల చొప్పున 3 మండలాలలో కలిపి 15 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి ఏడాదికి పదివేలు చప్పున స్కాలర్షిప్ అందించనున్నట్లు తెలిపారు. ఈ స్కాలర్షిప్ వరుసుగా రెండు సంవత్సరాల పాటు ఇవ్వనున్నట్లు చెప్పారు. గత ఏడాది ఇలాంటి పరీక్ష నిర్వహించామని వారిలో మెరుగైన ఫలితాలు సాధించిన మూడు మండలాల్లో కలిపి 15 మందికి ఇంటర్మీడియట్ జాయిన్ అయిన వెంటనే ఒక్కొక్కరికి పదివేల చొప్పున స్కాలర్షిప్ అందజేశామని అన్నారు. ఈ ఏడాది కూడా మెరుగైన ఫలితాలు సాధించిన మూడు మండలాలలోని 15 మంది విద్యార్థులతో పాటు గత ఏడాది అర్హులైన 15 మందికి కలిపి 30 మంది విద్యార్థులకు 3 లక్షల రూపాయల స్కాలర్షిప్ ను ఈ ఏడాది ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, బుద్ధిస్ట్ జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి బాబురావు, తిమ్మాయపాలెం జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంట్యాల గంగాధర్ ఉన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు పంపిణీ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని రామాయపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల వీడ్కోల సభ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న కె.జీవన్ కుమార్ కుమార్తె రోహిత జీవన్ 65 మంది విద్యార్థులకు పరీక్షలు రాసే ప్యాడ్స్ ను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.కోటేశ్వరరావు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది రోహితను అభినందించారు.

# ఒక రోజుకి పరిమితమైన వెలిగండ్ల తహసీల్దార్

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కేవలం ఒక రోజే తాసిల్దారుగా పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత తాసిల్దారు బదిలీపై కొత్తపట్నం వెళ్లారు రాబోవు రాబోయే ఎన్నికల బదిలీలలో భాగంగా వెలిగండ్లలో పనిచేస్తున్న తహసిల్దార్ నేలబొట్ల వాసు బదిలీపై నెల్లూరు జిల్లా వెళ్లారు. నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు నుండి పసుపులేటి హేమంత్ కుమార్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించి అనంతరం బుధవారం పిన్ను జనరేటర్స్ చేసి 24 గంటలు గడవక ముందే ఇతనిని కొత్తపట్నానికి తాసిల్దార్‌ను బదిలీ చేశారు. ప్రస్తుతం వెలిగండ్ల తాసిల్దారు పోస్ట్ ఖాళీగా ఉన్నది.

# 35 మంది ఆశ వర్కర్ల అరెస్ట్

## - పోలీస్ స్టేషన్‌కు తరలింపు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆశ వర్కర్ల సమస్యలపై విజయవాడలో ధర్నా చౌక్‌లో పర్మిషన్ లేదంటూ గిద్దలూరు 35 మంది ఆశ వర్కర్లను అరెస్టు గిద్దలూరు పోలీస్ స్టేషన్లో ఉంచడం జరిగింది. సందర్భంగా సిఐటియు నాయకులు టీ.ఆవులయ్య ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జి.విశ్రాంతమ్మ, ఎం.సరోజ మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని గత నాలుగు సంవత్సరాల నుంచి రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్న సమస్య పరిష్కారం చేయకుండా అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం సరైనది కాదని అన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం, రిటైర్డ్ అయిన ఆశ వర్కర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్, డ్యూటీ చేస్తూ చనిపోయిన ఆశ వర్కర్లకి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, వేతనంతో కూడుకున్న మెటర్నటీలు సెలవులు ఇవ్వాలని ఆశలను కేటాయించాలని, ఆశాలతో సంబంధం లేని ఇతర పనులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పొగాకు గ్రేడింగ్ పద్ధతుల పరిశీలన



కొండపి, మేజర్‌న్యూస్: పొగాకు గ్రేడింగ్ సమయంలో అన్య పదార్థాలు లేకుండా, పొగాకు బోర్డు గుంటూరు సెక్రటరీ, ఆక్షన్ మేనేజర్ దివి వేణుగోపాల్ రైతులకు సూచించారు. ఆయన గురువారం స్థానిక వేలం కేంద్ర సిబ్బందితో కలిసి కొండపి వేలం కేంద్ర పరిధిలోని ఇలవర (నేతివారిపాలెం), పైడిపాడు గ్రామాల్లో పర్యటించారు. పొగాకు పంటను పరిశీలించి, క్యూరింగ్ విధానాన్ని, గ్రేడింగ్ పద్ధతులను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. అనంతరం కొండపి వేలం కేంద్రాని పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడారు. కార్యక్రమం లో ఆయన వెంట ఒంగోలు ప్రాంతీయ అధికారి ఎం.లక్ష్మణరావు వేలం నిర్వహణాధికారి సునీల్ కుమార్, రైతు నాయకుడు బొడ్డపాటి బ్రహ్మయ్య, వేలం కేంద్ర సిబ్బంది ఉన్నారు. పొగాకు అక్రమ కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.

# సిద్ధార్థలో స్పోర్ట్ ఈవెంట్‌ప్రారంభం



కందుకూరు, మేజర్‌న్యూస్: సిద్ధార్థ ఉన్నత విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఓగూరు సిద్ధార్థ రెండవ బ్రాంచ్లో స్పోర్ట్ ఈవెంట్స్‌ను సిద్ధార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ జి రామారావు ప్రారంభించారు. ఈవెంట్స్ లో విద్యార్థినీ విద్యార్థులు కబడ్డీ కోకో వాలీబాల్ క్రికెట్ మరికొన్ని క్రీడా పోటీలు ఫిబ్రవరి 8నుండి ఫిబ్రవరి 10వ తేదీ వరకు వివిధ పోటీలు నిర్వహిస్తారు చివరిగా ఫిబ్రవరి 10వ తేదీన ఫైనల్ పోటీలు నిర్వహించి తదుపరి గెలుపొందినటువంటి టీములకు బహుమతి ప్రధానం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డాక్టర్ వి.పెంచలయ్య వైయస్ఆర్‌సీపీలో చేరిక



కందుకూరు, మేజర్‌న్యూస్: ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజి చైర్మెన్ డాక్టర్ వి.పెంచలయ్య వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం శాసనసభలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎం వైయస్.జగన్ సమక్షంలో పెంచలయ్యతో పాటు ఆయన ఇద్దరు కుమార్తెలు వి.అరవింద, డాక్టర్ వి.ఐశ్వర్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## జేజేఎం పనులు పరిశీలించిన సర్పంచ్



కొనకనమిట్ల,మేజర్‌న్యూస్ : మండలంలోని గొట్లగట్టు పంచాయతీ పరిధిలో జలజీవన్ మిషన్ ఇంటింటి కొళాయి పనులు జరుగుతున్నాయి. ఈపనులను సర్పంచ్ పెరిక సుఖదేవ్(బూన్) పరిశీలించారు. పలు సలహాలు, సూచనలు చేశారు. గృహాలకు ఇబ్బందులు లేకుండా పనులు చేయించాలని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణుల జీవన శైలి పెంపొందుతుంది

చీరాల, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పీఎం విశ్వకర్మ కౌశల్ యోజన పథకం ద్వారా నాయి బ్రాహ్మణులు జీవన శైలి పెంపొందుతుందని నాయి బ్రాహ్మణ సంఘం ప్రతినిధి మాచవరపు రామచంద్రయ్య అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షు రాలు దగ్గుబాటి పురంధేశ్వరి



పిలుపు మేరకు గురువారం దేవాంగపురి పంచాయితీ పరిధిలోని ఉన్న మార్కెట్ సెంటర్ వద్ద పల్లెకు పోదాం అనే కార్యక్రమానికి సంబంధించి అవగాహన ప్రదర్శనను పీఎం విశ్వకర్మ ఇంచార్జి నాశిక శివాజి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన మాచవరపు రామ చంద్రయ్య మాట్లాడుతూ ఈ పథకంలో 18 రకాల వృత్తిదారులకు లబ్ది చేకూరే విధంగా నాయి బ్రాహ్మణ వృత్తి సంఘాలు పని చేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో నిడమానూరి సాంబశివరావు, కొడాలి సుబ్బారావు, మాచవరపు వెంకట కృష్ణ, చీరాల శ్రీనివాస్, మాచవరపు ఆంజనేయులు తదితర నాయిబ్రాహ్మణులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో పోలింగ్ బూత్‌లను పరిశీలించిన జాయింట్ కలెక్టరు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్‌లను జాయింట్ కలెక్టరు గోపాలకృష్ణ పరిశీలించారు. పోలింగ్



బూత్ పరిధిలో అన్ని సదుపాయాలు కల్పించేందకు తీసుకోవాల్సిన చర్యలను అదికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్‌దారు బి.సాయి శ్రీనివాస్, ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండ్ సీతారామారావు, ఆర్.ఐ.శివరామిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ డి.వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ ఆర్.ఐ.మురళి మరియు బి.ఎల్.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడాకారులకు ఆర్థిక సాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ఈ నెల 11 నుండి 17వ తేది వరకు మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో జరగనున్న నేషనల్ లెవల్ రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో అండర్ 15 కేటగిరిలో పాల్గొనటుకు చీమకుర్తి నుండి ముగ్గురు రెజ్లింగ్ క్రీడాకారులు అర్హత సాధించారు. అర్హత పొందిన శ్రీహరి, వంశీ, నర సింహలను అభినందిస్తూ వారు గ్వాలియర్ వెళ్లి వచ్చుటకు కావాలసిన ప్రయాణ ఖర్చుల కొరకు లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకులు డాక్టరు. బి.జవహర్ ఆందిస్తా మన్నారు. ఈ సందర్బంగా డాక్టరు.బి.జవహర్ మాట్లాడుతూ చీమకుర్తి గెలాక్సీ స్పోర్ట్స్ క్లబ్ కోచ్ వెంకట్ మరియు ఉమామహేశ్వరరావుల ఆధ్వర్యంలో తర్ఫీదు పొంది జాతీయస్థాయికి అర్హత సాదించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులను లయన్స్‌క్లబ్ ఎప్పుడూ ప్రోత్సాహిస్తుందన్నారు. గురువారం జరిగిన కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డైరెక్టరు చలువాది రమేష్ ద్వారా క్రీడాకారులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.



# సంక్షేమ సారధి జగనన్న

- రాష్ట్ర అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం
- పసుపుగళ్లు ఎన్నికల ప్రచారంలో బూచేపల్లి





ముండ్లమూరు, మేజర్‌న్యూస్: సంక్షేమ, అభివృద్ధి సారధి జగనన్న అని ఆయనతోనే అభివృద్ధి సాధ్యం అని దర్శినియోజకవర్గం వైకాపా ఇంచార్జి, మాజీ ఎమెల్యే శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని పసుపుగళ్ళులో ఎన్నికల ప్రచారంను శివ ప్రసాద్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని దళితులు అభివృద్ధికి జగనన్న కృషి చేసారని అన్నారు. మహిళలు ఆర్థిక ఏదేగెందుకు పలు పథకాలను ప్రవేశ పెట్టారని అన్నారు. పసుపుగళ్ళు, చింతల పూడి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి, శివ ప్రసాద్ రెడ్డిని ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంకు ముందుగా ఊళ్ళగల్లులోని మసీద్ వద్ద ముస్లింలతో సమావేశం అయ్యారు.

## గిద్దలూరులో వైయస్సార్ పార్టీని గెలిపించడానికి మేము సిద్ధం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజ వర్గంలో అభ్యర్థి ఎవరైనా సరే ఎమ్మెల్యేగా గెలిపిస్తామని ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిను మరలా ముఖ్య మంత్రి చేయడమే మా లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గోన రంజిత్ కుమార్, 11వ వార్డు కౌన్సిలర్ లొక్కు రమేష్, కౌన్సిలర్ మానం బాలిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జనార్ధన్ మొదలగు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగ్ర జన్మదిన వేడుకలు



పీ.సీ.పల్లి, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షులు వేమూరి రామయ్య ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని పెద ఇర్ల పాడు సెంటర్లో జన్మదిన కేక్ కట్ చేసి తినిపించారు. ఈ కార్యక్రమంలో పెదఇర్లపాడు సర్పంచ్ పోలం లక్ష్మీదేవి, ఉండేల పిచ్చిరెడ్డి, గోపిరెడ్డి నరసింహారెడ్డి, కోమటికుంట్ల వీరయ్య, జనససే నాయకులు మాదాసు రమేష్, మాదాసు మధు, ఆలూరి ఆదిరెడ్డి, వేమూరి శ్రీను, కరణం బల్లయ్య, మూలే మాలకొండయ్య, కూడాల నారాయన, సత్తిరెడ్డి, గుంటగాని జోషప్, మూలే పుల్లారెడ్డి, మడతల క్రిష్ణయ్య, కోటపాటి బ్రహ్మయ్య, మూలే మహేంద్ర, మాదాసు చినబ్రహ్మయ్య, పాలూరి మహేంద్ర, రత్తయ్య యాదవ్, వేమూరి నారాయణ, చిలకల తిరుపాలు, యక్కంటి రమణారెడ్డి, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వావిలేటిపాడులో సైడ్ కాలువ నిర్మాణ పనులు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వావిలేటి పాడు గ్రామంలో ఎస్సీ కాలనీలో సైడ్ కాలువ నిర్మాణ పనులు గురువారం పిఆర్‌జెఈ శ్రీహరి ఆదేశాల మేరకు ఈ పనులు ప్రారంభించడం జరిగిందని కాంట్రాక్టర్ బత్తిన మదన్ మనోహర్ తెలి పారు. నిర్మాణ పనులు వేగవంతం చేపట్టాలని ఆయన కాంట్రాక్టర్లు సూచించారు. అలాగే పైప్ లైన్ నిర్మాణ పనులు కూడా వేగవంతం చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ జేఈ రమేష్ బాబు తెలిపారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ సర్పంచ్ వెంకటరత్నం, పాలేటి రవి, ఇంజనీర్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

## నేడు విద్యార్థులకు నులిపురుగులు మాత్రలు పంపిణీ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈనెల 9వ తేదీ నుంచి ప్రభుత్వ ప్రైవేటు అంగన్వాడి పాఠశాలలో విద్యార్థులకు భోజనం తరువాత నులిపురుగు మాత్రలు మింగించే కార్యక్రమం రేపటి నుంచి నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక వైద్యాధికారిణి కావ్య తెలి పారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య ఆశా కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి కావ్య మాట్లా డుతూ సీజనల్ వ్యాధులు దృష్టిలో ఉంచుకోవాలని ప్రధానంగా రేపటి నుంచి నిర్వహించే మినీ పురుగుల మాత్రాన పంపిణీ కార్యక్రమం అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో తప్పనిసరిగా ఈ కార్యక్రమం అంగన్వాడి కార్యకర్తలు ఆశ ఆరోగ్య కార్యకర్తలు తప్పనిసరిగా ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## సిమెంట్ రోడ్లను పరిశీలించిన పంచాయతీరాజ్ డిఇ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వావిలేటి పాడు గ్రామంలో ఎస్సీ కాలనీలో వేసిన సిమెంట్ రోడ్లను పంచాయతీరాజ్ డిఈ



రవికుమార్ సోమవారం పరిశీలించారు. అనంతరం సచివాలయం నూతన భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లను పిలిపించి చేపట్టే పనులను బిల్లు పెండింగ్ లేకుండా వెంటనే అందించాలని ఏఈక్యు ఆదేశించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ ఈనెల 10వ తేదీన మంత్రిచే ఈ భవనాల ప్రారంభం చేస్తున్నట్టు కాంట్రాక్టర్ బత్తిన మదన్ మనోహర్ డిఈ దృష్టికి తీసుకువెళ్లారు. డిఈ వెంట జేఈ శ్రీహరి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్, పంచాయతీ సర్పంచ్ పాలేటి వెంకటరత్నం, పాలేటి రవి పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌గా రవికుమార్ బాధ్యతలు



మార్కాపురం రూరల్, మేజర్ న్యూస్: మార్కాపురం నూతన తాసిల్దార్‌గా కె.రవికుమార్ బాధ్యతలు గురువారం ఉదయం స్వీకరించారు. ఈ బదిలీ ఎన్నికల నిమిత్తంలో భాగంగా బదిలీ చేయటం జరిగింది. ఇక్కడ ఇప్పటివరకు తాసిల్దారుగా పనిచేస్తున్న మంజునాథ రెడ్డి మాచర్లకు బదిలీ అయ్యారు.

# బిజెపి ఆత్మీయ సమావేశం

కందుకూరు, మేజర్‌న్యూస్: బిజెపి నియోజకవర్గ సమన్వయకర్తగా ఘట్టమనేని హరి బాబు నియమించబడిన సందర్భంగా నియోజకవర్గంలోని మండల బాధ్యులు వివిధ మోర్చాల నాయకులు సీనియర్ నాయకులు భారతీయ జనతా పార్టీ అభిమానుల ఆత్మీయ సమావేశం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో జరిగినది. ఈ సందర్భంగా హాజరైన బాధ్యులు నాయకులు హరిబాబుకు సంపూర్ణ సహకారాలు అందిస్తూ పార్టీ పురోగతికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాదరావు, జొన్నాదుల సురేష్ చల్ల వెంకట్రాజ, యండమూరి సుధాకర్, డేవిడ్ కరుణ,జగన్నాథ వైకుంఠం, మురళీధర్.బొర్రా కోటేశ్వరరావు, మాల్యాద్రి నాయుడు, చిన్ని పాండు రంగయ్య, భూషయ్య ,జొన్నాదుల మోహన్రావు బెజవాడ వెంకయ్య, సుబ్రహ్మణ్యం ,నాయకులు ఉన్నం భాస్కర్ రావు, బెల్లంపల్లి శ్రీధర్ , శివ మహేశ్వరరావు, మాటూరి రమేష్ నాయుడు, గొడ్డటి రాఘవ,పాలూరి మాలకొండ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.



# విద్యుత్, విజిలెన్స్ అధికారులు దాడులు

**- 71 కేసుల నమోదు.. 5.84 లక్షల అపరాధ రుసుము**

అద్దంకి, మేజర్ న్యూస్: కొరిసపాడు మండల పరిధిలోని 12 గ్రామాలలో అక్రమంగా విద్యుత్ వాడకం దారులపై విద్యుత్ మరియు విజిలెన్స్ అధికారులు గురువారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. మొత్తం 71



కేసులు నమోదు చేసి 5.84 లక్షల అపరాధ రుసుము విధించినట్లు విద్యుత్ ఈ ఈ నల్లూరి మస్తాన్ రావు తెలిపారు. మొత్తం 56 మంది విద్యుత్ మరియు విజిలెన్స్ అధికారులు కలసి 26 గ్రూపులుగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ దాడులలో అక్రమ విద్యుత్ వాడుతున్న ఒకరిపై కేసు నమోదు చేసి లక్ష రూపాయల జరిమానా విధించినట్లు ఈ ఈ తెలిపారు. ఇద్దర్పై మాక్ బిల్డింగ్ కేసులు నమోదు చేసి లక్ష రూపాయలు జరిమానా, అదనపులోడు వాడుకుంటున్న 64 మందిపై కేసులు నమోదు చేసి 3.04 లక్షలు అపరాధ రుసుము విధించామన్నారు. శాంక్షినేతర కేటగిరిలో వాడుకుంటున్న నలుగురి పై కేసు నమోదు చేసి 80 వేల రూపాయల అపరాధ రుసుము విధించడం జరిగిందన్నారు. మొత్తం 71 మంది పై కేసులు నమోదు చేసి 5.84 లక్షల రూపాయల అపరాధ రుసుం విధించినట్లు ఈ ఈ నల్లూరి మస్తాన్ రావు వెల్లడించారు. ఈ దాడులలో ఈ ఈ తో పాటు అద్దంకి, మార్టూరు సబ్ డివిజన్ల డి ఈ ఈ లు సత్యనారాయణ, సురేంద్రబాబు, డివిజన్ పరిధిలోని ఆయా మండలాల ఏఈలు, సిబ్బంది ఉన్నారు.

# దైవసేవకులందరూ ఐక్యమత్యంతో ఉండాలి

**- యూనియన్ ప్రెసిడెంట్ చాట్ల గంగయ్య**

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని క్రీస్తు సంఘం నందు యూనియన్ ప్రెసిడెంట్ చాట్ల గంగయ్య ఆధ్వర్యంలో గురువారం పాస్టర్స్ యూనియన్ నెల వారి సహవాస కూడిక నిర్వహించడం జరిగినది. ఈ




కార్యక్రమంలో ట్రెజరర్ రెవ. వై ప్రేమన్న, రెవ. వై.ఇశ్రాయేలు వాక్య సందేశము అందించారు. ఈ కూడికకు 45 మంది పాస్టర్లు, సువార్తికులు పాల్గొని దేశ, రాష్ట్ర క్షేమం కొరకు ప్రార్ధించడము జరిగినది. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు పి.జేమ్స్, యూనియన్ వైస్ ప్రెసిడెంట్ బి పాల్ స్పర్జన్, సెక్రటరీ సింగా యేసన్న, జాయింట్ సెక్రటరీ వై.రాజు, డి.డేవిడ్ రాజు, యిర్మియా, డానియేలు, పాస్టర్ అగస్టీన్, పాస్టర్ బాబురావు తదితర పాస్టర్లు, సువార్తికులు పాల్గొన్నారు.

# బడ్జెట్ పట్ల జగన్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి

## ఎమ్మెల్యే గొట్టిపాటి



అద్దంకి, మేజర్ న్యూస్: అసెంబ్లీలో బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల జగన్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కనపడుతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బుగ్గన బడ్జెట్ అంచనాలు కొండంత ఖర్చులు పెసరంతా ఉన్నాయని 13 వేల కోట్ల రెవెన్యూ లోటును 44 వేల కోట్లకు 35 వేల కోట్ల ద్రవ్య లోటును 60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనకే దక్కుతుందన్నారు. పన్నుల బాదులు తప్ప బడ్జెట్లో కొత్త అంశాలు ఏమీ లేవని ప్రస్తుత ఏపీ అప్పులు 11.58 లక్షల కోట్లు మద్యం బాండ్లు 16 వేల కోట్లు కార్పొరేషన్ హామీలు 1,10, 603 కోట్లు తెచ్చారని వెల్లడించారు. వైకాపా హయాంలో ఏపీ అప్పులు రెట్టింపు అయ్యాయన్నారు. 2019లో టిడిపి తీసుకున్న దానికంటే నాలుగు రెట్ల అప్పు పెరిగిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ను అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చిన జగన్ అండ్ కో అని దుయ్యబట్టారు. వైసిపి హయాంలో తీసుకొచ్చిన ప్రతి స్కీము ఒక స్కాముగా మారిందని వైసిపి హయాంలో ధరల పెంపు.. పన్నులు మోయలేని భారం మోపిందన్నారు. వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వం నిజంగా బలోపేతం చేస్తే ఆహార ధాన్యాలు, అపరాల సాగు విస్తీర్ణంలో దేశంలో రాష్ట్రం ఎందుకు వెనుకంజలో ఉందో చెప్పాలని నిలదీశారు. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే ముందు వరుసలో ఎందుకు ఉందో జగన్ రెడ్డి నోరు ఇప్పాలని, గతంలో విశాఖపట్టణానికి ఒక విమానాశ్రయం ఉంటే భోగాపురంలో మరో విమానాశ్రయం ఎందుకు అన్నారనీ, అదే వ్యక్తి ముఖ్యమంత్రి అయ్యాక భోగాపురం విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభించి గొప్పలు చెప్పుకున్నాడని అన్నారు. ఈ విధంగా చంద్రబాబు హయాంలో ప్రారంభించిన అనేక ప్రాజెక్టుల్ని జగన్ రెడ్డి మరలా ప్రారంభించాడు తప్ప కొత్తగా తాను తీసుకొచ్చింది ఏమీ లేదని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వ తప్పుడు విధానాల వల్ల నేడు తెలంగాణ రాష్ట్ర ఆదాయం పెరిగి ఏపీ ఆదాయం తగ్గిపోయిందని అన్నారు. ప్రజలకు అందిన అభివృద్ధి సంక్షేమం మాత్రం చాలా తక్కువ అని వృద్ధిరేటుపై కూడా వైసిపి ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో వృద్ధిరేటు 13.49 శాతం ఉంటే ఇప్పుడు కేవలం 11 శాతమే ఉందని, చేసిన అప్పులకు ప్రతి సంవత్సరం జగన్ రెడ్డి సర్కార్ 28 వేల కోట్లు చెల్లించాలని తెలిపారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే నిధులను కూడా జగన్ ప్రభుత్వం దారి మళ్ళి ఇస్తుందని కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయించాల్సిన పథకాలకు కేటాయించకుండా ఇతర పనుల కోసం దుర్వినియోగం చేయడంతో కేంద్రం మొత్తంగా నిధులు ఇవ్వటమే ఆపేసిందన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

పామూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకొని విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఐ టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మార్నేని రామకృష్ణ అన్నారు. మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం మండలంలోని అయ్యవారిపల్లి



గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్లు, మంచినీటి బాటిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ మార్నేని రామకృష్ణ, మార్నేని మాలకొండయ్య, చీమలదిన్నె రవీంద్రబాబు, చీమలదిన్నె సుబ్బయ్య, మన్నం వెంకటేశ్వర్లు, బాసు శ్రీనివాసులు రెడ్డి, ఎదురూరి సాయి, ఎదురూరి బాలగురవయ్య, బోడా బ్రహ్మయ్య, ఆంజనేయులు, ప్రవీణ్, బండారు రాజా, జింకా మధు, బాసం మనోహర్, పత్తిపాటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పుష్పాలంకరణ వేడుకల్లో పలువురు నేతలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో వెలుగు దినపత్రిక విలేఖరి గోపిశెట్టి గోపీనాథ్ కూతురి పుష్పాలంకరణ ఫంక్షన్ హాజరైన జిల్లా అధ్యక్షులు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి, మాజీ శాసన



సభ్యులు, కందుల నారాయణ రెడ్డి, మార్కాపురం శాసనస భ్యులు కె.పి.నాగార్జునరెడ్డి సతీమణి కల్పన హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎన్ రెడ్డి, వెలుగుపత్రికా అధినేత రాధా కృష్ణ, బంధువులు, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.



# నేటి నుండి 'పల్లెకు పోదాం'



మార్కాపురం, మేజర్‌న్యూస్: భారతీయల జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సూచనల మేరకు పల్లెకు పోదాం కార్యక్రమం ఈనెల 9, 10, 11 తేదీలలో మార్కాపురం అసెంబ్లీలో జయప్రదం చేయాలని మార్కాపురం బిజెపి అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అందరూ పల్లె పల్లెకు కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో పర్యటించి గ్రామ కమిటీలను నియమిస్తూ గ్రామాలలోని సమస్యలను సేకరిస్తూ అధికారుల దృష్టికి తీసుకువెళుతూ విభిన్న ప్రతిభావంతులను గుర్తిస్తూ కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.

# కాకాని హనుమంతరావు నిర్యాణమునకు హాజరైన ఎమ్మెల్యే గొట్టిపాటి



అద్దంకి, మేజర్ న్యూస్ : పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ 7 ఇంచార్జ్ కాకాని అశోక్ తండ్రి కాకాని హనుమంతరావు నిర్యానము కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరై హనుమంతరావు చిత్రకటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు తెదేపా నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# హనుమంతరావుకు కరణం బలరాం నివాళి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి కాకాని హనుమంతరావుకు ఘన నివాళి అర్పించారు. అద్దంకి పట్టణం



కాకానిపాలెంకు చెందిన కాకాని హనుమంతరావు దశదిన కర్మ గురువారం నిర్వహించగా కరణం బలరాం హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి, ఘన నివాళి అర్పించారు. అనంతరం కాకాని హనుమంతరావు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు, అద్దంకి శాప్ ఛైర్మన్ బాచిన కృష్ణ చైతన్య తదితరులున్నారు.






# జిల్లా అభివృద్ధిపై కలెక్టర్ దృష్టి

గ్రామ దర్శినికి శ్రీకారం - ప్రజలకు మెరుగైన వసతులు, సేవలే లక్ష్యం

సమస్యల పరిష్కారానికి చర్యలు - 70 గ్రామాలకు ప్రత్యేక అధికారులు

ప్రతి నెలలో గ్రామాలను దర్శించనున్న జిల్లా అధికారులు - గ్రామదర్శినిపై ప్రత్యేక కథనం

బాపట్ల, మేజర్‌న్యూస్: మెరుగైన వసతులు, మేలైన ప్రభుత్వ సేవలు గ్రామీణులకు అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా భావించారు. బాపట్ల జిల్లాను మరింత అభివృద్ధిలో నడిపించడానికి ఆయన కంకణ బద్ధులయ్యారు. మదిలో మెరిసిన ఆలోచనలకు కార్యరూపం ఇచ్చారు. 'గ్రామదర్శిని' పేరుతో క్షేత్రస్థాయిలోకి పరిపాలన వ్యవస్థ వెళ్లేందుకు శ్రీకారం చుట్టారు. ప్రజలకు అందే సేవలు మరింత మెరుగ్గా ఉండాలని, బలోపేతం చేస్తూ మెరుగులు దిద్దాలని ప్రణాళికలు రచించారు. ప్రతి గ్రామాన్ని సరి చేయాలని, ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రతి గ్రామాన్ని జిల్లా అధికారులు నిశితంగా పరిశీలించే బృహత్తర యజ్ఞం చేపట్టారు. "గ్రామ దర్శిని" పేరుతో ఒక్కొక్క గ్రామాన్ని ఎంపిక చేసి అక్కడ తిష్ట వేసిన సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ప్రతినెల ఈ కార్యక్రమం కొనసాగేలా ప్రణాళికలు రూపొందించారు. 77మంది అధికారులను 70 గ్రామాలకు నియమించారు. ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు

**లక్ష్యాలివేలి..**

గ్రామ సచివాలయాలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలలు, వైద్య ఉప కేంద్రాలు, గ్రామ పంచాయితీ కార్యాలయాలను సందర్శించటమే ముఖ్య ఉద్దేశం.

తొలిసారిగా బాపట్ల మండలం ఈస్ట్ బాపట్ల నందిరాజుతోట పంచాయితీలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. గ్రామ సచివాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాడు-నేడు పాఠశాల అభివృద్ధి పనులు, అంగన్ వాడి కేంద్రం, చెత్త సంపద కేంద్రం, పశువుల కొరకు వినియోగించే చెరువును సందర్శించారు. హైదరపేటలోని ఆరోగ్య ఉపకేంద్రాన్ని పరిశీలించారు. నందిరాజుతోటలో గ్రామదర్శిని కార్యక్రమం ప్రారంభ సూచికగా తొలుత మొక్కలు నాటి స్మృతి వనం శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ప్రభుత్వ సేవలన్ని గ్రామస్థాయిలో ప్రజల వద్దకు చేర్చడమే గ్రామదర్శిని కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలతో ఆయన మమేకమై ప్రభుత్వ సేవలు, వసతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అర్హులకు చేరుతున్నాయా అంటూ గ్రామ పెద్దలతోనూ ఆయన నేరుగా మాట్లాడుతున్నారు. ప్రజలకు మెరుగైన విద్యా, వైద్యం ఎక్కడ అందుతుందో ఆ ప్రాంతం పురోభివృద్ధిలో పయనిస్తుందని చెప్పుకొచ్చారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కలెక్టర్ రంజిత్ బాషా ఆకాంక్షించారు. ఆయా గ్రామాలలో అత్యవసరమైన వసతుల కల్పనపై అధికారులు దృష్టి సారించాలని మార్గ నిర్దేశం చేశారు. ప్రతిపాదనలు, రూపొందించిన తదుపరి అంచనాల నివేదికలు తక్షణమే పంపాలని సూచించారు. ఇప్పటికే రెండు పర్యాయాలు గ్రామ దర్శిని కార్యక్రమాన్ని చేపట్టగా, 1,245 సమస్యలు అధికారులు గుర్తించారు. అందులో 1,000 సమస్యలు పరిష్కరించడంపై అధికారులను ఆయన ప్రశంసించారు.

## నేడు ప్రకాశం భవనం ప్రాంగణంలో గుర్రం జాషువా కాంస్య విగ్రహ ఆవిష్కరణ

- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ -



ఒంగోలు, మేజర్‌న్యూస్: కలెక్టరేట్‌ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గుర్రం జాషువా కాంస్య విగ్రహాన్ని శుక్రవారం సాయంత్రం 5గంటలకు ఆవిష్కరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. ఈకార్యక్రమానికి మంత్రి, పార్లమెంట్, శాసన మండలి, శాసనసభ సభ్యులు, జిల్లా పరిషత్ చైర్పర్సన్, ఒంగోలు నగర మేయర్, డి.వి.ఎం.సి. సభ్యులు, గుర్రం జాషువా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, దళిత, గిరిజన సంఘాల నాయకులను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## పవన్ కళ్యాణ్‌ని కలసిన బెల్లంకొండ సాయిబాబా



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరి ఆఫీస్‌లో విశ్రుత స్థాయి సమావేశంలో భాగంగా గిద్దలూరు జనసేన పార్టీ ఇంచార్జి బెల్లంకొండ సాయిబాబాను పార్టీ అధిష్టానం పిలుపునిచ్చింది. అందులో భాగంగా గిద్దలూరు నియోజకవర్గ పరిస్థితులు ప్రస్తుత రాజకీయాల గురించి సాయిబాబాను అడిగారు.

అదేవిదంగా బెస్తవారిపేట మండలం గలిజరుగుళ్ల గ్రామానికి చెందిన 01.01.23వ తేదీన కార్ ప్రమాదంలో మరణించిన గిద్దలూరు నియోజకవర్గం బేస్తవారిపేట మండలం గలిజేరుగుళ్ల గ్రామం చింతలపూడి చంద్రమోహన్ యాదవ్ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడి తల్లి తండ్రికి మంగళగిరి పార్టీ కార్యాలయంలో 5లక్షల ప్రమాద బీమా చెక్కు అందించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమంలో గిద్దలూరు జనసేన పార్టీ ఇంచార్జి బెల్లంకొండ సాయిబాబా పాల్గొన్నారు.

# శిద్దా వెంకట సుబ్బారావుకు ఘన నివాళి





సంస్మరణ కార్యక్రమానికి తరలివచ్చిన ప్రముఖులు

కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మాజీమంత్రి శిద్దా రాఘవరావు సోదరులు, వాసవి గ్రానైట్ మేనేజింగ్ డైరెక్టర్ శిద్దా వెంకట సుబ్బారావు సంస్మరణ కార్యక్రమం చీమకుర్తిలోని నివాసం వద్ద గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా శిద్దా కుటుంబ సభ్యులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. శిద్దా వెంకట సుబ్బారావు సంస్మరణ కార్యక్రమానికి చీమకుర్తికి చెందిన పలువురు ప్రముఖులు హాజరై శిద్దా సుధాకర్, శిద్దా హనుమంతరావు శిద్దా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శిద్దా వెంకట సుబ్బారావు పెద్దకర్మకు నివాళులర్పించిన వారిలో శిద్దా వెంకటేశ్వర్లు, మాజీమంత్రి శిద్దా రాఘవరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, నాయకులు మారం వెంకారెడ్డి, శిద్దా పాండురంగారావు, శిద్దా హనుమంతరావు, శిద్దా సూర్యప్రకాశరావు, మన్యం ఫణికుమార్, శిద్దా వెంకట కృష్ణారావు, శిద్దా నాగేశ్వరరావు, శిద్దా ప్రసాద్, శిద్దా శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యులు శిద్దా సుధీర్ కుమార్, శిద్దా బాలాజీ, శిద్దా సురేష్, చీమకుర్తికి చెందిన పలువురు గ్రానైట్, వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతి నిధులు వున్నారు. శిద్దా వెంకట సుబ్బారావు సంస్మరణ కార్యక్రమం సందర్భంగా శిద్దా కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున అన్న సంతర్పణ చేపట్టారు.

# టిడిపిని గెలిపించడమే ధ్యేయం:వేగేశన నరేంద్ర వర్మ




బాపట్ల రూరల్ మేజర్‌న్యూస్: జాతీయ తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీ సంయుక్తంగా ఇంటింటికి తెలుగుదేశం మీ మాట - నా బాట, జనసేన టిడిపి జనబాట కార్యక్రమం బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో బాపట్ల మండలం ముత్తాయపాలెం పల్లెపాలెం గ్రామంలో తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులతో కలిసి వెళ్లి టిడిపి, జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టో ను మహిళామణులకు వివరించారు. అనంతరం తన గురించి వివరించే పుస్తకం మరియు చీర,చేతి సంచి ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు.పల్లెపాలెం గ్రామంలోని ప్రజలకు కష్టమొస్తే మీకు నేను తోడుగా ఉంటా, మీరు దైర్యంగా వుండండి. ఒక్కసారి ఆలోచించండి తెలుగుదేశం పార్టీని గెలిపించండి. పల్లెపాలెం గ్రామంను అభివృద్ధి చేసి చూపిస్తా.తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ 15వేలు అందజేయటం జరుగుతుందన్నారు. ఆడబిడ్డ నిది నుంచి 18ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీ కి నెలకు రూ 1500 లు అందజేయటం జరుగుతుందన్నారు. దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3గ్యాస్ సిలెండర్లు ఇవ్వటం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 16న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

దొనకొండ, మేజర్‌న్యూస్: వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుండి బయటకు తెస్తానని, రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలు రెట్టింపు చేస్తున్నదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు విమర్శించారు. గురువారం దొనకొండలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కర్నా హనుమయ్య అధ్యక్షతన గ్రామీణ బంద్ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని కాపాడుతామని చెప్పిన మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అప్పజెప్పి వ్యవసాయాన్ని సంక్షోభంలో ముంచిందని అన్నారు. పార్లమెంట్లో నిరంకుశంగా రైతు వ్యతిరేక చట్టాలు చేసిందని, వాటికి నిరసనగా దేశవ్యాప్తంగా ఏడాది పైగా రైతులు పోరాడారని, ఆ చట్టాలను వెనక్కి తీసుకుంటామని చెప్పడంతో పాటు మృతి చెందిన 776 మంది రైతులకు పరిహారం ఇస్తామని, కనీస మద్దతు ధరల చటం చేస్తామని రైతాంగ ఉద్యమానికి ఇచ్చినటువంటి హామీలు మోడీ ప్రభుత్వం ఒక్కటి కూడా ఇప్పటికీఅమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తామన్న వాళ్లు ఎరువుల సబ్సిడీ 25 వేల కోట్లు, ఆహార భద్రతకు ఇచ్చే సబ్సిడీ 9 వేల కోట్లు ఈ బడ్జెట్లో కుదించారన్నారు వికషిత్ భారత్ అంటే ఇదేనా అని ఆయన విమర్శించారు. రానున్న కాలంలో మరొక 50 వేల కోట్లు ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తుల్ని అమ్మేందుకు మోడీ ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. ఈ విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక కర్షక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 16న బందు జరుగుతుందని అందరూ




బంద్‌లో పాల్గొనాలని కోరారు. సిఐటియు మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య మాట్లాడుతూ మోడీ అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మన రాష్ట్ర పాలక, ప్రతిపక్షాలు సమర్థించటం విచారకరమని అన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు, రాష్ట్ర అభివృద్ధిని విస్మరించిన కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందుగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కూడా రాష్ట్ర ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందనీ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల కేంద్ర పాలకులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో ఈ బడ్జెట్ మరొకసారి యెత్తి చూపిందని తెలిపారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు, రాష్ట్ర రాజధాని అభివృద్ధికి నిధులు మొదలైన విషయాల్లో కేంద్రం ఆంధ్రప్రదేశ్ పట్ల అత్యంత నిర్లక్ష్యంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యం.అంజిబాబు, యం.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాకీర్ హుస్సేన్ జయంతి వేడుకలు

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రముఖ స్వతంత్ర సమర యోధుడు భారత మూడవ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ జాకీర్ హుస్సేన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం మార్కాపురం మైనారిటీ హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారతదేశ మూడవ రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిటీ అధ్యక్షులు మొగల్ జాబీర్ హుస్సేన్ బేగ్ మాట్లాడుతూ డాక్టర్ జాకీర్ హుస్సేన్ గాంధీతో కలిసి స్వతంత్ర సంగ్రామంలో పాల్గొనడం జరిగిందనీ,భారతదేశ మూడవ రాష్ట్రపతిగా కూడా ఆయన సేవలను అందించడం జరిగినదనీ, డాక్టర్ జాకీర్ హుస్సేన్ తన సంపదనంతా కూడా దానధర్మాలు చేసిన గొప్ప దానకర్ణుడు, భారతదేశం నా ఇల్లు భారతీయులంతా నా కుటుంబం అని చెప్పిన గొప్ప దేశభక్తుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ కమిటీ నాయకులు షేక్ తాజ్ హుస్సేన్, లాడిలే కబీర్, సయ్యద్ షాదా, షేక్ మున్వర్, దూదేకుల మహమ్మద్ తదితరులు పాల్గొనడం జరిగినది.



# కమీషనర్‌ను సన్మానించిన వైసీపీ నాయకులు

పొదిలి,మేజర్‌న్యూస్ : పొదిలి నగర పంచాయతీ కమీషనర్‌గా ఎల్.చంద్రశేఖరరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా వైసీపీ నాయకులు ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. పూలదండలు శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. కమీషనర్‌ను కలిసిన వారిలో వైసీపీ జిల్లా కార్యదర్శి జి.చెన్నారెడ్డి, మాజీ సర్పంచ్, బీసీ సెల్ నాయకులు పులిగొర్ల శ్రీనివాసరావు, బోనం బ్రహ్మారెడ్డి, వేంపాటి పోలిరెడ్డి, రావులపల్లి వెంకటేశ్వర్లు, మస్తాన్‌వలి, వర్షం ఫిరోజ్, గుంటూరు శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు ఖాశీం, హసన్‌వలి తదితరులు ఉన్నారు.





# యాత్ర -2 మూవీ సందర్భంగా వైఎస్సార్‌సిపి అభిమానుల సంబరాలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి జీవిత ఆధారంగా విడుదలైన యాత్ర-2 మూవీ విడుదల సందర్భంగా గిద్దలూరు



పట్టణంలోని కృష్ణ థియేటర్లో డాక్టర్ రఫీ ఆధ్వర్యంలో ఉచిత ప్రదర్శన, కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మూవీ వీక్షణ కోసం అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు ,మండల ఉపాధ్యక్షులు, వైఎస్‌ఆర్సిపి నాయకులు, కో ఆప్షన్ మెంబర్‌లు, మండల నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గిద్దలూరు పట్టణ నాయకులు, వైయస్సార్ పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# హుస్సేన్‌పురంలో ఉగ్ర పుట్టినరోజు వేడుకలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: టీడీపీ ఇంచార్జి డా.ఉగ్ర జన్మదిన వేడుకలను మండలంలోని హుస్సేన్ పురం గ్రామంలో టీడీపీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. పేదలకు చీరలు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి,మండల తెలుగు యువత అధ్యక్షులు కర్ణాటి భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కాసునూరి మౌలాలి, మరపగుంట్ల మాజీ సర్పంచ్ ఒంగోలు శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ కర్ణాటి వెంకటేశ్వర్లు రెడ్డి, పంచాయతీ పార్టీ అధ్యక్షులు మత్తుముల మహేష్ రెడ్డి, రాచమళ్ళ రమణా రెడ్డి, ముత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, తమ్మినేని పెద్దిరెడ్డి, ఐటీడీపి నల్లబోతుల నాగారాజు, పద్మనాభరెడ్డి, కోలా నరేష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# నెడ్ క్యాప్ డైరెక్టర్‌గా తిరుపతి రెడ్డి

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర నెడ్ క్యాప్ డైరెక్టర్‌గా దర్శికి చెందిన సానికొమ్ము తిరుపతి రెడ్డి నియమితులు అయ్యారు. తిరుపతి రెడ్డికి దర్శి వైకాపా ఇంచార్జ్, మాజీ ఎమెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి నియామక పత్రాన్ని అందచేశారు. తనకు పదవి రావటానికి కృషి చేసిన శివన్న, జడ్‌పి ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ కృతజ్ఞతలు తెలిపారు. తన శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తిరుపత రెడ్డి తెలిపారు.



# మిరప మార్కెటింగ్‌పై ఆర్.బీ.కె సిబ్బందికి అవగాహన

మార్కాపురం, రూరల్ మేజర్‌న్యూస్: మండలంలోని వెలుగు కార్యాలయం నందు జిల్లా ఉద్యాన అధికారి వై.యం.యన్ గోపీచంద్ అధ్యక్షతన ఈ - మిర్చి ప్రాజెక్ట్‌కి సంబందించిన సమావేశం పెద్దరవీడు, మార్కాపురం, కొనకలమిట్ల, దొనకొండ, తర్లుపాడు, అర్ధవీడు, కంభం ఆర్.బీ.కె సిబ్బందికి నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆర్.బీ.కె సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ-మిర్చా ప్రాజెక్ట్ టెక్నాలజీ సహకారంతో మిరప



పంటలో నాణ్యతా ప్రమాణాలను, దిగుబడులను పెంచడం అనే విషయాలను గురించి తెలియజేస్తుందని తెలిపారు. డిజిటల్ గ్రీన్ సంస్థ కో-ఆర్డినేటర్ కమలాకర్ మాట్లాడుతూ ఈ-మిర్చా ప్రాజెక్ట్ ద్వారా ఏర్పాటు చేసిన మిరప నాణ్యత పరీక్షా కేంద్రాలలో, రైతుల మిరప నాణ్యత ప్రమాణాలను పరీక్షించుకుని, వచ్చిన ఫలితాల సర్టిఫికెట్ ఆధారంగా, వ్యాపారవేత్తలు, కొనుగోలుదారుల వద్ద ఎక్కువ ధర పొందే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. అయితే ఈ ప్రాజెక్ట్ యొక్క వినియోగాలు, దాని టెక్నాలజీ గురించి రైతులకు తెలియజేయాలని ఆర్.బీ.కె సిబ్బందికి ఆయన సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపి పీడీ రమణా రావు, మార్కాపురం ఏ.డీ.ఏ రామదేవి, మార్కాపురం, గిద్దలూరు హెచ్ఓలు రమేష్ బాబు, విష్ణుప్రియ, హెచ్.ఈ.ఓ వై.సి.హెచ్ శేషగిరి, మార్కాపురం, పెద్దరవీడు ఏఓలు దేవిరెడ్డి శ్రీనివాసులు బుజ్జి బాయ్, తర్లుపాడు, పెదారవీడు, మార్కాపురం, కంభం, అర్ధవీడు, కొనకలమిట్ల ఆర్.బీ.కె సిబ్బంది పాల్గొన్నారు.

# చీమకుర్తిలో 3 విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలో 3 ప్రాంతాలల్లో 160 కె.వి.ఏ.విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయటం జరిగిందని విద్యుత్తు శాఖ ఇంజనీర్ వి.శ్రీనివాసరావు తెలిపారు. గరికమిట్ట ప్రాంతంలో, రచ్చమిట్ట ఎన్టీఆర్ విగ్రహం వద్ద ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయటం జరిగిందని, దీంతో లోఓల్టేజ్ సమస్య ఉండదన్నారు. ఈ కార్యక్రమాలల్లో మాజీ జడ్‌పిటిసి గోగినేని వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌పార్టీ నాయకులు, లైన్‌మెన్‌లు కోటయ్య, కాశిం తదితరులు ఉన్నారు.



# అక్రమ మద్యం పట్టివేత

కొనకనమిట్ల మేజర్ న్యూస్: గురువారం అక్రమంగా విక్రయించడానికి తీసుకెళ్తున్న 12 బీర్ బాటిళ్లను స్వాధీనం చేసుకొని ఒకరిని అదుపులోకి తీసుకున్న యస్సై కే.మాధవరావు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు మండలంలో ఎవరైనా సరే అక్రమ మద్యం మరియు జూదాలు ఆడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.




# బందెల దొడ్డి బజార్ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు జారీ చేసిన నవరత్నాల ప్రజలందరికీ ఇల్లు ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియపై బందెలదొడ్డి బజార్ సచివాలయం 3ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# రైతులకు చీడ పీడల నివారణకు సూచనలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండల పరిధిలోని కొత్తపేట-1 రైతుభరోసా కేంద్రంలో ఎహ్ఆర్డి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇందులో సమగ్ర సస్యరక్షణ చర్యలు చీడ పీడ నివారణ వేరుశనగ మరియు మొక్కజొన్న పైరులులో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సెంట్రల్ ఇంటగ్రాటెడ్ పేస్ట్ మానేజ్మెంట్ సెంటర్, విజయవాడ వారు ఏర్పాటు చేసి రైతులకు సాగు ఖర్చును తగ్గించుకొని అధిక దిగుబడి పెంచుకునే దిశగా సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైంటిస్ట్స్ వీర బాబు, దక్షిణమూర్తి, ప్రేమ రంజితం, జిల్లా సలహా కోఆర్డినేటర్ ఓబయ, ఏడిఏ ఇఫ్రాయం, మండల వ్యవసాయధికారి ఐ.కాశీ విశ్వనాథ్, విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.



## సార్వత్రిక ఎన్నికలకు బిజేపి సిద్ధంగా కావాలి

### – బిజేపి జోనల్ ఇన్‌చార్జ్ దయాకర్‌రెడ్డి పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికలకు బిజేపి సర్వం సిద్ధం కావాలని ఆ పార్టీ జోనల్ ఇన్‌చార్జ్ సున్నారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఒంగోలు, కొండిపి, దర్శి అసెంబ్లీ నియోజకవర్గాల రాబోవు ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జోనల్ ఇంఛార్జి సన్నా రెడ్డి దయాకర్ రెడ్డి హాజరై మాట్లాడారు. రాబోవు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బిజెపి కార్యకర్తలు ఇప్పటి నుండే ఇంటింటికీ తిరిగి మోడీ ప్రవేశ పెట్టిన పథకాలు గురించి వివరించి ఓట్లు అడగాలని కోరారు. రేపటి నుండి పదకొండవ తేదీ వరకు ప్రతి బిజెపి నేత కార్యకర్త గావ్ ఛలో అభియాన్‌లో భాగంగా గ్రామాలలో 24 గంటలు ఉండి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ రవిశంకర్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కృష్ణారెడ్డి, పార్లమెంటు కన్వీనర్ సెగ్గెం శ్రీనివాసరావు, బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వై.సి యోగ య్యాయాదవ్, ఎం. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ దగ్గర బస్సులు, ఆటో ఆపాలని ఎస్ఐకి వినతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని రాచర్ల బస్టాండ్ నందు కృష్ణ సినిమాహాలు దగ్గర రాచర్ల, తురిమెళ్ళ, కంభం, ఆరవీటి కోట, ఆకవీడు వైపు వెళ్లే బస్సులు, ఆటోలు అక్కడే ఆపుతున్నారు. ఈ విధంగా జరగడం వలన కృష్ణా హాలు దగ్గర ప్రజలు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుంది. ఇక్కడ టాపిక్కు అంతరాయం కాలుగకుండా ఉండేందుకు బస్సులను, ఆటోలను, మార్కెట్ యార్డ్ దగ్గర ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా కొమరోలు బస్టాండ్ నందు కూడా ట్రాఫిక్‌కు అంతరాయము కలుగుతుంది. ఇక్కడ ఆగే బస్సులను, ఆటోలను, కొంచెం ముందుగా అనగా కాశిరెడ్డి కుంట దగ్గర ఏర్పాటు అయ్యేలా పరిశీలించారన్నారు. గిద్దలూరు రూలర్ సిఐకి వినతి పత్రం అందజేసి బిజెపి నాయకులురాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పిడతల రమేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గిద్దలూరు అసెంబ్లీ కో కన్వీనర్ గుమ్మా రాముడు యాదవ్, ప్రకాశం జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా, ప్రకాశం జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు కంచర్ల ప్రవీణ్ కుమార్ గౌడ్, ప్రకాశం జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి నున్న వీర చక్రం పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి సిపిఎం పార్టీ విరాళాల సేకరణ



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: స్థానిక మండలంలో ప్రజా పోరాటాలను బలప రచండి ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తు న్నటువంటి భారత కమ్యూ నిస్ట్ పార్టీ మార్క్సిస్ట్ ప్రజలు అండగా నిలబడాలని ఉద్య మానికి అవసరమైన తోడ్పాటు సహాయ సహకారాలు అందించాలని సిపిఎం మండల నాయకులు బడుగు వెంకటేశ్వర్లు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో గురువారం ప్రతి ఇంటికి సిపిఎం పార్టీ విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతులు రైతు కూలీలు ఉపాధి కూలీలు ఎదుర్కొం టున్న సమస్యలపై సిపిఎం పోరాటాలు చేస్తుందన్నారు. వెలుగొండ ప్రాజెక్టు సాధన కోసం మోటర్లకు మీటర్లు బిగించే విధానాన్ని వ్యతిరేకిస్తూ రోజువారి నిత్యవసర వస్తువు ధరలు తగ్గించాలని పెట్రోల్ డీజిల్ ఆర్టీసీ చార్జీలు తగ్గించాలని విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని సిపిఎం నిరంతరం పోరాటాలు చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమానికి విరాళాలు ఇచ్చినటువంటి శ్రేయోభిలాషులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి కత్తి ఏబు, శాఖ సభ్యులు సూరెడ్డి రమణారెడ్డి, గురునాథం, రాములు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కోడికత్తి శ్రీనుకు బెయిల్..దళిత నేత నీలం హర్షం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వైఎస్ జగన్ పై హత్యాయత్నం కేసులో కోడి కత్తి శ్రీనుకి హై కోర్టు బెయిల్ ఇవ్వడంపై దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు హర్షం వ్యక్తం చేశారు. కోడి కత్తి శ్రీనుకి బెయిల్ ఇచ్చినట్లు హై కోర్టు ప్రకటించటంతో, గురువారం ఒంగోలు పట్టణంలోని నీలం పాలెం అంబేద్కర్ విగ్రహం వద్ద ఉత్సాహ వాతావరణం నెలకొంది. నీలం నాగేంద్ర అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సదర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ, జగన్ పై హత్యాయత్నం కేసులో నిందితుడు నేరం అంగీకరించినా, రెండేళ్ళ కంటే ఎక్కువ శిక్ష పడదన్నారు. రెండేళ్ళ నేరానికి 5 సంవత్సరాల 3 నెలల తర్వాత హై కోర్టు కోడి కత్తి శ్రీనుకి బెయిల్ ఇచ్చిందన్నారు. కోర్టులకు కూడా దళితులు అంటరాని వారయ్యారని, నాగేంద్ర ఆవేదన



వ్యక్తం చేశారు. కోడి కత్తి శ్రీనుకి బెయిల్ ఇస్తూ, మీడియాతో మాట్లాడరాదని, సభల్లో పాల్గొనకూడదని ఆంక్షలు విధించడం, జగన్ భయానికి, హత్యాయత్నం కేసు విశ్వసనీయతకు నిదర్శనమన్నారు. శ్రీనుపై ఆంక్షలతో కూడిన బెయిల్, శ్రీను భావ ప్రకటన స్వేచ్ఛకు, భారత రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందన్నారు. శ్రీను కుటుంబ సభ్యుల అరణ్య రోధనకు మొదటిగా స్పందించి, 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి, విజయవాడలో జగన్ కోర్టుకు రావాలనే ఆందోళనకు శ్రీకారం చుట్టిన తనకు శ్రీనుకి బెయిల్ రావడం మాటల్లో చెప్పలేని సంతోషం కలిగించిందన్నారు. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డికి గన్ మెన్‌లను కల్పించిన జగన్ ప్రభుత్వం, కోడి కత్తి శ్రీనుకి కూడా గన్మెన్లను కేటాయించాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. కోడి కత్తి శ్రీనుని రాజమండ్రి జైల్లో చంపాలని చూశారని, కోడి కత్తి శ్రీను ప్రాణాలకు ముప్పు ఉందని నాగేంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు వేలూరి శ్రీనివాసులు, దేవరపల్లి రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆశాకార్యకర్తల అక్రమ అరెస్టును నిరసిస్తూ ధర్నా

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా చలో విజయవాడ కు తరలి వెళ్తున్న ఆశ కార్యకర్తలను ఎక్కడికక్కడే అరెస్టు చేస్తూ ప్రభుత్వం తన నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని నిరసిస్తూ మండలం ఆశా కార్యకర్తల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు ఉస్తేలా లక్ష్మీదేవి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు చేత ప్రభుత్వం ఎట్టి చాకిరి చేయించుకుంటూ కనీస వేతనాలు ఇవ్వటం లేదని ఆరోపించారు సంబంధంలేని పనులు చేయించడంతోపాటు ఆశా కార్యకర్తలపై వేధింపులు పెరిగాయని రాజకీయ నాయకుల ఒత్తిళ్లు ఎక్కువయ్యాయని పని భారంతో పాటు ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటూ మానసిక ఆవేదనకు లోన్ అవుతున్నారని ఆందోళన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఆశా కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న క్రమంలో రాష్ట్రంలో ఉన్నటువంటి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్



వేతన ఒప్పంద ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేస్తానన్న హామీ గాల్లో కలిపినారన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన ఆశ కార్యకర్తలను నాయకులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సభ్యులు చాముండేశ్వరి, బాల చెన్నమ్మ, లక్ష్మమ్మ, రూతమ్మ, ఎలిజిబెత్ రాణి, రజిని తదితరులు పాల్గొన్నారు.

# అగ్రో కెమికల్ పరిశ్రమలో విజయవంతమైన బెస్ట్ ఆగ్రోలైఫ్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అగ్రో-కెమికల్ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న బెస్ట్ ఆగ్రోలైఫ్, చీరాల రీజియన్ (ఆంధ్రప్రదేశ్) పొన్నూరు టెరిటరీలో అత్యంత విజయవంతమైన సందర్భంగా మెగా ఫార్మర్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో రైతులు హాజరైయ్యారు. మెరుగైన ఉత్పాదకత కోసం పంటల నమూనాలను ఆప్టిమైజ్ చేయడం ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం. ప్రధానంగా 40-45 డిఏసీ దశలో మినుములు (35శాతం), పెసలు (20శాతం), వేరుశనగ (25శాతం), పచ్చి మిరపకాయ (20 శాతం) మిశ్రమాన్ని చర్చించారు. రాన్‌ఫెన్, క్యూబాక్స్ పవర్, ట్రైకలర్, సిటీజెన్, ఇర్మా, రిచ్ గ్రో వంటి ఫోకస్ ఉత్పత్తులపై ప్రదర్శనలు ఈ కార్యక్రమంలో ముఖ్య ఆకర్షణలు. శ్రీరాయుడు, రీజినల్ సేల్స్ మేనేజర్, బెస్ట్ ఆగ్రోలైఫ్ కంపెనీ వారసత్వం, దాని ఉత్పత్తులను గురించి వివరించారు. అదే సమయంలో సాంకేతిక ప్రదర్శనకు ఎఫ్ఎంఎం గొట్టిపాటి రవీంద్రనాథ్ నాయకత్వం వహించారు. వ్యవసాయ సంఘంలో సహకారం, ఆవిష్కరణలను పెంపొందించడంలో మా అంకితభావాన్ని ఈ కార్యక్రమం ఉదహరించింది. ఈ ప్రాంతం వ్యవసాయ వృద్ధి, శ్రేయస్సుకు తోడ్పడటానికి ఎదురుచూస్తున్నాము, అని బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ నేషనల్ మార్కెటింగ్



మేనేజర్ సారా నర్సయ్య చెప్పారు. మార్కాపురానికి చెందిన రీజినల్ సేల్స్ మేనేజర్ ఎమ్ఎన్‌బి చారి, మిరప పంటలో రాన్‌ఫెన్‌క్యూబాక్స్ పవర్ అద్భుతమైన విజయగాథను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రాయుడు, గొట్టిపాటి రవీంద్రనాథ్, ఎమ్ఎన్‌బి చారి, ఎం. లక్ష్మీ నారాయణ, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఓకె అంటేనే జాయినింగ్

**వారంరోజులుగా ఒంగోలు కార్పోరేషన్ చుట్టు తిరుగుతున్న అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్**

**ఎమ్మెల్యే అనుమతి తీసుకోవాలని అధికారుల సూచన**

(సూర్యప్రతినిధి,ఒంగోలు)

ఎమ్మెల్యే ఓకె అంటేనే జాయినింగ్.. ఆయన అనుమతి తీసుకోండి..మేము ఏమి చేయలేముసార్.. ఇది ఓ ఉన్నతాధికారికి ఎదురవుతున్న అనుభవం.. ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చిన ..ఎమ్మెల్యే అనుమతి లేదని జాయనింగ్ కాని పరిస్థితి ఓ మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ ఎదుర్కొంటున్నారు.. గూడురు మున్సిపాలిటీలో పనిచేస్తున్న అసిస్టెంట్ కమీషనర్ రంగారావును ఒంగోలు కార్పోరేషన్ అసిస్టెంట్ కమీషనర్‌గా నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయి.దీంతో ఆయన అక్కడ రిలీవ్ అయ్యి ఈనెల 4వ తేదిన విధుల్లో చేరేందుకు రాగా ఆయనకు చేదు అనుభవం ఎదురైంది. స్థానిక ఎమ్మెల్యే అనుమతి లేకుండా చేర్చుకోమని ఎమ్మెల్యేను ప్రసన్నం చేసుకోవాలని ఇతర అధికారులు చెప్పడతో నాలుగవ తేది నుంచి ఆయన తన విధుల్లో చేరేందుకు ఒంగోలు కార్పోరేషన్ చుట్టు తిరగాల్సి వస్తుంది. గత కొన్ని రోజులుగా ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులరెడ్డి, సమన్వయ కర్త చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ల మద్య అధికారులు బదిలీ విషయంలో వివాదం రాసుకుంది. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ, జెసిని చెవిరెడ్డి బదిలీ చేయించారని ఎమ్మెల్యే బాలినేని ఆగ్రహంతో ఉన్నరు ఈ క్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ చేరిక కూడా ఈ వివాదంలో చేరడంతో ఎమ్మెల్యే అనుమతి లేకపోవతే జాయినింగ్ ఇవ్వమని అధికారులు తేల్చేశారు.